/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
ఆదివారం
17-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 254
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, ఆదివారం, తిథి : విదియ ఉ.11.09 వరకు, నక్షత్రం: హస్త, ఉ:10.02 వరకు, వర్జ్యం: సా.06.44-08.28 వరకు, దుర్ముహూర్తం: మ.04.36-05.25 వరకు, రాహుకాలం: మ.04.42-06.13 వరకు



## ఒకే దేశం.. ఒకే ఎన్నికలు

23న జమిలి ఎన్నికలపై తొలి సమావేశం

మాజీ రాష్ట్రపతి నేతత్వంలోని కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 :** వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్రం నియమించిన కమిటీ తొలిసారిగా సమావేశం కాబోతోంది. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాతే రోజే సమావేశం జరగనుంది. ఈ నెల 23న జమిలి ఎన్నికలకు సంబంధించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతత్వంలోని కమిటీ భేటీ అవుతుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై వీలైనంత త్వరగా పరిశీలించి సిఫార్సులు చేసేందుకు ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని కేంద్రం నియమించింది. ఈ కమిటీకి రామ్‌నాథ్ కోవింద్ నేతత్వం వహిస్తుండగా.. కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి, గులాంనబీ ఆజాద్, ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్కే సింగ్, మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సుభాష్ సి కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉంటారు ఈ కమిటీ సమావేశాలకు న్యాయశాఖ మంత్రి ..మిగతా 2లో



## మృత్యుఘోష

మహారాష్ట్రలో కలకలం రేపుతున్న చిన్నారుల మరణాలు

గత మూడు నెలల్లో 179 మంది చిన్నారుల మృతి

తక్కువ బరువుతో పుట్టడం, పుట్టుకలో వచ్చే అస్ఫిక్సియా, సెప్సిస్, శ్వాసకోశ వ్యాధులు ప్రాథమిక కారణాలని వైద్యాధికారులు వెల్లడి 2



# ఇది ప్రజలందరి ప్రభుత్వం

మేనిఫెస్టోలో చెప్పిన దాని కంటే మిన్నగా చేశాం : సీఎం జగన్

వైఎస్సార్ కాపు నేస్తం నిధులు విడుదల చేసిన సీఎం జగన్

వరుసగా ఐదేళ్ల పాటు రూ.75 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం

3,57,844 మందికి రూ.536.77 కోట్లు జమ చేస్తున్నాం

4 ఏళ్ల పాలనలో కాపుల సంక్షేమానికి రూ.39,247 కోట్లు ఇచ్చాం

ఒంటరి మహిళలకు ఆర్థిక స్వావలంబన

కేబినెట్‌లో కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత : సీఎం జగన్

## కాపు పేద మహిళలకు అండగా ఉండాలనే వైయస్ఆర్ కాపు నేస్తం

మీ అందరి ఆప్యాయతలు, చిక్కటి చిరునవ్వుల మధ్య ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచి శ్రీకారం చుడుతున్నాం. ఈ సందర్భంగా ఇక్కడకు వచ్చిన ప్రతి అక్క, ప్రతి చెల్లెమ్మకు.., ప్రతి సోదరుడికి, ప్రతి స్నేహితుడికి.., ప్రతి అవ్వాతాతకు, మీ అందరి ప్రేమానురాగాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. - సీఎం జగన్



**తూర్పుగోదావరి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** 'కాపు నేస్తం' పథకం ద్వారా ఒంటరి మహిళలకు మేలు చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అందచేసే సాయంతో ఇప్పటివరకు ..మిగతా 2లో



## పాక్ తీవ్రవాదులు హతం

బారాముల్లాలో భద్రతా బలగాల స్పెషల్ ఆపరేషన్

ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరులు హతం

వివరాలు.. 2లో



## గాంధీ పేరు పెట్టుకుంటే గాంధీ అవుతారా?

డీఎంకే పార్టీని కూటమి నుంచి ఎందుకు తప్పించడం లేదు

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ

## మాటలు జాగ్రత్త..

ఎవ్వరి మనసు గాయపడకూడదు

'సనాతన ధర్మం'పై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

వివరాలు.. 2లో

### మంచిమాట

నాకు ఏమి తెలీదు
అనుకునే వాడు అమాయకుడు..
నాకు అన్ని తెలుసు
అనుకునే వాడు మూర్ఖుడు..
నేను తెలుసుకోవాల్సినవి
ఇంకా చాలా ఉన్నాయి
అనుకునే వాడు నిత్య విద్యార్థి..
తెలుసుకున్న వాటిలో
సత్య అసత్యాలు
గ్రహించే వాడు మేధావి..

శుభోదయం



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు

45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష

5 దశల్లో జగనన్న ఆరోగ్య సురక్ష అమలు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని వెల్లడి

**అమరావతి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపైన్ శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలన్నీ అందించటమే దీని లక్ష్యమన్నారు. 5 దశల్లో ఈ కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం తరహాలోనే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో కూడా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారని చెప్పారు. తొలుత వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు వారి పరిధిలోని ఇళ్లను సందర్శించి, ప్రజలందరికీ ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తారన్నారు. తొలి దశ వైద్య శిబిరాలు నిర్వహించే పట్టణాలు/గ్రామాల్లో ముందుగా ఈ క్యాంపెయిన్ మొదలవుతుందన్నారు. వైద్య, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా వినిగించుకోవాలనేది అవగాహనా, సేవలు అనే దశల వారీగా జరుగుతుందన్నారు. 45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. 105 రకాలు మందులు ప్రజలకు అందుబాటులో ..మిగతా 2లో

## పదవి, అధికారం.. ఎవరికీ శాశ్వతం కాదు

సొంత రాష్ట్రానికి వస్తున్న నన్ను అడ్డుకున్నారు

జగన్.. నీకు సీఎం పదవి ఉందని తెగ ఫీలై పోవద్దు

ప్రజలకు కోపం వస్తే కొట్టి చంపేస్తారు

మమ్మల్ని ఎన్ని తిట్లు తిట్టినా భరించాం

నేను ఎప్పుడూ భారతీయుడిగానే మాట్లాడుతా

ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న అధికారులు సిగ్గు పడాలి: పవన్ కల్యాణ్

**మంగళగిరి, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** 40ఏళ్ల అనుభవమున్న పార్టీ కూడా ఒడుదొడుకులు ఎదుర్కొంటోంది.. సమస్యల మధ్య పార్టీని నడుపుతున్నానంటే అది రాజ్యాంగం ఇచ్చిన బలమేనని ..మిగతా 2లో



## టీడీపీతో జనసేన కోఆర్డినేషన్ కమిటీ..

అధ్యక్షుడిగా నాదెండ్ల మనోహర్ 2



## టీడీపీ, జనసేనల పొత్తుతో వైసీపీలో వణుకు

పిచ్చెక్కినట్టు మాట్లాడుతున్న సీఎం జగన్, మంత్రులు

రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** నిడదవోలు సభలో టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 'రాజమండ్రి సెంట్రల్ జైలు కెళ్లి పవన్ చంద్రబాబును పరామర్శిస్తే వైసీపీ నేతల ప్యాంటు తడిచిపోయింది. పవన్ పొత్తు ప్రకటన చేయగానే సీఎం జగన్, మంత్రులు పిచ్చెక్కినట్టు మాట్లాడుతున్నారు. పొత్తు ప్రకటన తర్వాత వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదు. పవన్‌తో టీడీపీ పొత్తు ఖరారయ్యాక వైసీపీ నేతలు పోటీకి ..మిగతా 2లో

- రాజమహేంద్రవరంలో టీడీపీ కొవ్వొత్తుల ర్యాలీ
- కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న నారా భువనేశ్వరి, బ్రాహ్మణి
- తిలక్ రోడ్డు సాయిబాబా గుడి నుంచి శ్యామలానగర్ రామాలయం వరకు ర్యాలీ
- కొవ్వొత్తుల ర్యాలీలో పెద్దసంఖ్యలో పాల్గొన్న మహిళలు
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే చంద్రబాబు చేసిన నేరమా?
- ఉద్యోగాలు కల్పించడం నేరమా?
- చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారు
- రాజకీయ దురుద్దేశంతోనే మామయ్యను జైలుకు పంపారు: బ్రాహ్మణి



## న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంది

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** రాజకీయ దురుద్దేశంతోనే టీడీపీ అధినేత చంద్రబాబును జైలుకు పంపారని నారా బ్రాహ్మణి ఆరోపించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో భువనేశ్వరితో పాటు బ్రాహ్మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల్లో లబ్ధికోసమే ఇలాంటి ..మిగతా 2లో



## చంద్రబాబుకు మద్దతుగా గుంటూరులో మహిళల నిరసన గళం 2

## ఉభయసభల్లో చర్చకు టీడీపీ కసరత్తు



లోకేశ్ ఆధ్వర్యంలో టీడీపీ పార్లమెంటరీ సమావేశం

పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

రాష్ట్రంలో చంద్రబాబు అరెస్టు, అనంతర పరిణామాలపై చర్చ

అన్ని విషయాలనూ పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లడంపై లోకేశ్ చర్చ

కేంద్రం జోక్యం చేసుకోకుంటే ఏపీని వైసీపీ నాశనం చేస్తుంది: నారా లోకేశ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 :** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు అక్రమమని పార్లమెంట్ ఉభయసభల్లో ప్రధాన అజెండాగా చర్చించాలని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నిర్ణయించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ..మిగతా 2లో

## మృత్యుఘోష

నందుర్‌బార్, సెప్టెంబర్ 16 : మహారాష్ట్రలో చిన్నారుల మరణాలు కలకలం రేపుతున్నాయి. నందుర్‌బార్‌లోని సివిల్ ఆస్పత్రిలో గత మూడు నెలల్లో 179మంది చిన్నారులు మరణించారు. ఈ ఉదంతంపై నందుర్‌బార్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ సావన్‌కుమార్ స్పందించారు. పిల్లల మరణాలకు అనేక ఆరోగ్య సమస్యలు కారణమవుతున్నాయని వెల్లడించారు. తక్కువ బరువుతో పుట్టడం, పుట్టుకలో వచ్చే అస్ఫిక్సియా, సెప్సిస్, శ్వాసకోశ వ్యాధులు ప్రాథమిక కారణాలని వైద్యాధికారులు తెలిపారు. నందుర్‌బార్ జిల్లాలో జూలై నెలలో 75మంది, ఆగస్టులో 86మంది, సెప్టెంబర్‌లో 18మంది మొత్తంగా మూడు నెలల్లో 179మంది మరణించారు. మరణాల్లో 70శాతం పిల్లలు పుట్టిన 0-28రోజుల మధ్య వయసులో సంభవించాయి. మహారాష్ట్రలో ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ నందుర్‌బార్ జిల్లాలో గణనీయంగా గిరిజన జనాభా ఉంది. ఇక్కడి స్త్రీలల్లో సికెల్ సెల్ ఎనీమియా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో రాష్ట్రంలో అత్యధిక పోషకాహార లోపం ఉందని వైద్యులు తెలిపారు. మరణాల్లో 20శాతం సకాలంలో వైద్యం అందకపోవడం వల్ల సంభవిస్తున్నాయని వైద్యసౌకర్యాలు సరిగా లేకపోవడం, ఇంటి దగ్గర ప్రసవాలు చేయడం, సామూహిక వలసలు కూడా ప్రధాన కారణంగా ఉన్నాయని సావన్ కుమార్ తెలిపారు. ఈ సవాళ్లను అధిగమించి పసివాళ్ల ప్రాణాలు కాపాడాల్సి ఉందన్నారు. దీని కోసం నందుర్‌బార్ జిల్లాలో అధికారులు 'మిషన్ లక్ష్య 84' పేరుతో ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిశువుల మరణాలకు కారణాలను పరిష్కరించడంతో పాటు, ఆరోగ్య సేవల్ని మెరుగుపరచడం, శిశువుల ఆరోగ్యానికి మెరుగైన సౌకర్యాలు కల్పించేలా లక్ష్యం పెట్టుకున్నారు. ప్రసవానికి 42రోజుల ముందు, ప్రసవం తర్వాత 42రోజులు రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వైద్యాధికారులు తెలిపారు. ఈ మరణాలపై స్థానిక ఎమ్మెల్యే అంషా పద్వీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశువుల మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

## పాక్ తీవ్రవాదులు హతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 : ఉగ్రవాదుల ఏరివేతకు జమ్ముకశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలో.. సైన్యం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతోంది. మరోవైపు.. బారాముల్లా జిల్లాలోని ఉరి సెక్టార్‌లో ఎల్ఓసీ వెంబడి ఉగ్రవాదులకు.. భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. హత్‌లంగా ఏరియాలో భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారని.. అనంతరం జరిపిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ముష్కరులు హతమయ్యారని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు ఇద్దరు ఉద్రవాదుల మదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే వీరు పాకిస్థాన్ వైపు ఉన్న పోస్ట్ నుంచి కాల్పులు జరపడం వల్ల మూడో ఉగ్రవాది మతదేహాన్ని స్వాధీనం చేయడానికి ఇబ్బంది ఎదురవుతోందని భద్రతా దళాలు తెలిపాయి. అపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పాయి. హతమైన ఉగ్రవాదులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని.. అయితే వారు ఏ ఉగ్ర సంస్థకు చెందినవారో నిర్ధరించలేదని తెలిపాయి. జవాన్ల ప్రాణాలు తీసిన ముష్కరులను ఏరివేయడానికి చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్.. శనివారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఉగ్రవాదుల ఆచూకీ కోసం భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. గఢాల్ అడవుల్లోని పర్వత ప్రాంతాల్లో ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని కచ్చితంగా కనిపెట్టేందుకు సైన్యం డ్రోన్లను రంగంలోకి దించింది. డ్రోన్‌లతో ఉగ్రమూకల స్థావరాలను గుర్తించి.. వారిని మట్టుబెడతామని కశ్మీర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విజయ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే ఉగ్రమూకలు దాక్కున్నారని భావిస్తున్న కొండ ప్రాంతాలవైపు భద్రత బలగాలు మోర్టార్ షెల్స్‌ను ప్రయోగించాయి. ముష్కరులు నక్కినట్లు భావిస్తున్న ప్రాంతాన్ని అన్ని వైపుల నుంచి చుట్టుముట్టామని విజయ్‌కుమార్ తెలిపారు. అంతకుముందు మంగళవారం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మరో జవాన్ వీర మరణం పొందాడు. ముష్కరుల దాడిలో ఆర్మీ కర్నల్ మన్‌ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధోనక్, పోలీస్ డీఎస్పీ హుమాయున్ భట్ మరణించగా.. కాల్పుల్లో గాయపడిన రాష్ట్రీయ రైఫిల్ సైనికుడు రవికుమార్ కూడా ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు.

## గాంధీ పేరు పెట్టుకుంటే గాంధీ అవుతారా?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 : దేశ వ్యాప్తంగా సనతాన ధర్మంపై తీవ్ర దుమారం చెలరేగుతున్న విషయం తెలిసిందే. విపక్షాల కూటమి టార్గెట్‌గా చేసుకుని బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. అయితే తాజాగా.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కాంగ్రెస్, విపక్షాల కూటమిపై మండిపడ్డారు. సనాతన ధర్మానికి సంబంధించి కూటమిలో భాగమైన డీఎంకే నేతలు ఉదయనిధి స్టాలిన్, ఏ రాజా, కే పొన్‌ముండి చేసిన ప్రకటనపై బిస్వా శర్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ డీఎంకే పార్టీని కూటమి నుంచి ఎందుకు తప్పించడం లేదన్నారు. మధ్యప్రదేశ్‌లో ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కొత్త కూటమిని ఏర్పాటు చేసిందని.. దీనికి ఇండియా అని పేరు పెట్టారన్నారు. అయితే వారు కూటమిని రూపొందించాక.. భారతదేశంగా మారాము అని చెప్పడం ప్రారంభించారని.. ఇవన్నీ రాబోయే ఎన్నికల్లో భాగమేనని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలువాలనే ఉద్దేశ్యంతో ఇండియా అని పేరు పెట్టారని తెలిపారు. నేను రేపు మహాత్మా గాంధీ పేరు పెట్టుకుంటే.. నేను మహాత్మా గాంధీని కాగలనా నేను నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరు తీసుకుంటే.. నేను నేతాజీ అవుతానా అని వ్యాఖ్యానించారు. సనాతన ధర్మంపై మాట్లాడుతూ.. తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన్‌ను మలేరియాగా అభివర్ణించారని ఎ.రాజు హిందూ మతం ఒకటే అన్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ హిందూ మతానికి హోదా లేదని అన్నారని బిస్వా శర్మ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ అభివద్ధి జరిగినా అది హిందువుల వల్లనే అని బిశ్వశర్మ అన్నారు. రాహుల్ గాంధీ స్నేహితులు సనాతన్‌ను మలేరియా, ఎయిడ్స్ అని అంటుంటే.. వారిని కూటమి నుండి తప్పించువచ్చు కదా అని ప్రశ్నించారు.

## ఒకే దేశం.. ఒకే ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక ఆహ్వానితుడు కాగా.. న్యాయ వ్యవహారాల కార్యదర్శి నితేన్‌చంద్ర ప్యానెల్‌కి కార్యదర్శిగా వ్యవహరిస్తారు. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో సవరణలు, ప్రజాప్రాతినిధ్య చట్టం మొదలైన అంశాలపై సవరణలు, ఏదైనా ఇతర చట్టాలు, నియమాలను పరిశీలించి కమిటీ సిఫారసులు చేస్తుంది. ఈనెల 18-22 మధ్య పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగబోతున్నాయి. కమిటీ నియామకం ముందు ఈ సమావేశాల్లో జమిలి ఎన్నికలపై బిల్లు పెడతారనే ఊహాగానాలు వినిపించాయి. పార్లమెంట్ షెడ్యూల్ ప్రకటించిన తర్వాత రోజే కేంద్రం జమిలి ఎన్నికలపై కమిటీని నియమించింది. అయితే జమిలి ఎన్నికలను కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. బీజేపీ మాత్రం జమిలితో ఖర్చులు తగ్గుతాయని వీటిని అభివద్ధి,సంక్షేమం కోసం ఖర్చుపెట్టొచ్చని చెబుతోంది.

# ఇది ప్రజలందరి ప్రభుత్వం



(మొదటిపేజీ తరువాయి)

(నాలుగేళ్లలో) ఈ పథకం ద్వారా మొత్తం రూ.2,029 కోట్లు ఆర్థిక సాయం అదించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శనివారం తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తు.. నిడదవోలులో 'వైఎస్సార్ కాపు నేస్తం' నాలుగో విడత ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మీ ప్రేమాభిమానాలకు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో మంచి కార్యక్రమం కొనసాగిస్తున్నామని తెలిపారు. అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ.536.77 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. పేద కాపు మహిళలకు, ముఖ్యంగా ఒంటరి మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే లక్ష్యమని అన్నారు. నాలుగు లక్షల మంది కాపు నేస్తం పథకం ద్వారా లబ్ధిపొందినట్లు తెలిపారు. లంచాలకు అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేయలేదని సీఎం చెప్పారు. కులం, మతం రాజకీయాలు చూడకుండా పథకాలు అమలు చేస్తున్నామ్నారు. అర్హత ఉంటే చాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2.30 లక్షల కోట్లు



డీబీటీ ద్వారా అందించామని చెప్పారు. నాన్ డీబీటీ ద్వారా కాపు వర్గానికి రూ. 16,914 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. కేబినెట్లో కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చామన్న సీఎం జగన్.. ఇది ప్రజలందరీ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ కాపు సామాజిక వర్గానికి ప్రధాన్యత కల్పించామన్నారు.

**చట్టం ఎవరికైనా ఒక్కటే...**

ఆలోచన చేయమని మిమ్నల్ని కోరుతున్నాను. దురదృష్టమేమిటంటే.. ఎన్ని దొంగతనాలు చేసినా, ఎంత దోపిడీ చేసినా, ఎన్ని వెన్నుపోట్లు పొడిచినా చంద్రబాబునాయుడు అనే వ్యక్తిని రక్షించుకునేందుకు పలుకుబడి కల్గిన తన దొంగల ముఠా సభ్యులు ఉన్నారు కానీ.. చట్టం ఎవరికైనా ఒకటే అని చెప్పేవారు మాత్రం ఇంతకాలం లేరు. చట్టం ఎవరికైనా ఒక్కటే. ఒక మామూలు వ్యక్తి ఇదే తప్పుచేస్తే ఏ రకమైన శిక్ష పడుతుందో... అధికారంలో ఉన్నవాళ్లకు కూడా అదే శిక్ష పడాలని చట్టం ఎవరికైనా ఒకటే అని చెప్పేవారే ఇంతకాలం లేరు. ఇప్పుడు చట్టం ఎవరికైనా ఒక్కటే అని చెప్పే వాయిస్లు గళం విప్పుతున్నాయి. ఈ వాయిస్‌ల గళం విప్పేకొద్దీ ఈ దొంగల ముఠా సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.. తట్టుకోలేకపోతున్నారు.

**ములాఖత్లో మిలాఖత్...**

చివరకు ఏ స్థాయిలోకి ఈ వ్యవస్థలు దిగజారిపోయాయంటే.. వీళ్లు రాసే రాతలు, వీళ్లు చేసే చేష్టలు చూస్తుంటే ఆశ్చర్యమనిపిస్తుంది. నిస్సిగ్గుగా పేపర్లో ఎడిటోరియల్స్ రాస్తారు. మా బాబు లంచాలు తీసుకుంటే తప్పేంటని చెత్త పలుకులు రాసేది ఒకడు. బాబు అవినీతిని దాచడానికి అష్టకష్టాలు పడేది ఇంకొకరు. ఇంకొకరేమో.. నేరుగా జైలుకు వెళ్లి ములాఖత్‌లో మిలాఖత్ చేసుకుని పొత్తు పెట్టుకునేవారు ఇంకొకరు. అందుకే ఎలాంటి మనుషులున్నారు? ఎలాంటి వ్యవస్థలున్నాయని ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఇంత పెద్ద సొమ్ము, ఇంత అడ్డగోలుగా ఎలా దోచేశారు.. ఎవరి జేబులోకి ఈ డబ్బులు పోయాయి. ఆ దోచేసిన వాళ్లను జైళ్లలో పెట్టకపోతే మరెక్కడ పెట్టాలి? అని ప్రశ్నించాల్సిన ఈ వ్యవస్థలు.. ములాఖత్లలో మిలాఖత్ అయిపోతే రాష్ట్రంలో పరిస్థితిలు ఏమవుతాయని ఆలోచన చేయండన్నారు.

# న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంది..





(మొదటిపేజీ తరువాయి)

పనులు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్‌కు ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేకే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. మా కుటుంబానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని మేం ఎప్పుడూ ఊహించలేదు. చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాలను ఎంతో అభివృద్ధి చేశారు. 42 ఏళ్ల రాజకీయ అనుభవమున్న నేతను జైల్లో పెట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే చంద్రబాబు చేసిన నేరమా? లక్షలాదిమంది యువతకు నైపుణ్యం మెరుగు పర్చేలా కృషి చేశారు. అభివృద్ధి, సంక్షేమం చేయడం నేరమా? ఉద్యోగాలు కల్పించడం నేరమా? ఇప్పుడున్న ప్రభుత్వం గంజాయి, లిక్కర్ ఇచ్చి యువత జీవితాలనునాశనం చేస్తోంది. చంద్రబాబు అరెస్టును దేశమంతా ఖండిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారు. జాతీయ నేతలు కూడా ఏపీ ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. న్యాయ వ్యవస్థపై మాకు నమ్మకం ఉంది. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల కోసమే కష్టపడేవారు. చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న ప్రజలకు నా ధన్యవాదాలు. న్యాయవ్యవస్థపై మాకు విశ్వాసం ఉంది. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారనే నమ్మకం ఉంది అని బ్రాహ్మణి తెలిపారు.

### చంద్రబాబుకు మద్దతుగా గుంటూరులో మహిళల నిరసన గళం

గుంటూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ అన్ని ప్రాంతాల్లో నిరసనలు కొనసాగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం గుంటూరులో మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. 'నేను సైతం-బాబు కోసం' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబుకు మద్దతుగా శుభం కల్యాణ మండపం నుంచి నిరసన ప్రదర్శన చేపట్టారు. నల్ల వస్త్రాలు ధరించి, నల్ల బెలూన్లు పట్టుకుని పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు, టీడీపీ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. వేధింపుల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని మహిళలు ధ్వజమెత్తారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. 'బాబుతో నేను' ప్లకార్డులు ప్రదర్శించారు.

# పదవి, అధికారం.. ఎవరికీ శాశ్వతం కాదు

(మొదటిపేజీ తరువాయి)

జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన విస్తృతస్థాయి సమావేశంలో పవన్ పాల్గొన్నారు. ఇండియా భారత్ పేర్ల మార్పుపై దేశమంతా చర్చించుకుంటున్నారు. ఇండియా దట్ ఈజ్ భారత్ అని రాజ్యాంగం మొదటి పేజీలోనే ఉంది. బ్రిటీష్ వారికి భారత్ అని నోరు తిరగక ఇండియా అని ఉండవచ్చు. నేను ఎప్పుడూ భారతీయుడిగానే మాట్లాడుతున్నా. 389మంది మేధోమథనం చేయడం వల్ల మన రాజ్యాంగం వచ్చింది. రూల్ బుక్ (రాజ్యాంగం)ను ప్రజలంతా గుర్తుంచుకోవాలి. సనాతన ధర్మం.. తనను తాను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తుంది. కాలం, అవసరాలు, పరిస్థితుల మేరకు సనాతన ధర్మం మారుతుంది. ద్వేషం, దోపిడీ కొంత కాలమే ఉంటాయి. ద్వేషంతో కూడిన వాదనలు కచ్చితంగా కనుమరుగవుతాయి. మార్పును అంగీకరించి, ధర్మాన్ని పాటించి ప్రేమతో ముందుకొచ్చే వ్యక్తులే సమాజానికి దిశా నిర్దేశం చేయగలుగుతారు. అందరినీ కలుపుకొనిపోవడం వల్లే దేశంలో ఏకత్వం నిలబడింది. మన దేశం అన్ని ధర్మాలను స్వీకరించింది. రాజకీయం అంటే వ్యాపారం అనుకునే వారి కోసమే ఇదంతా చెబుతున్నా అని పవన్ కల్యాణ్ వివరించారు. వైసీపీ నేతలకు కనువిప్పు కలిగించేందుకే రాజ్యాంగ ప్రతి తెచ్చానని పార్టీనేతలకు వివరించారు. అధికారంలోకి వస్తే ఇష్టం వచ్చినట్టు చేయొచ్చని కొందరి భావన. చేసేపని సరైందే అని ఐపీఎస్ అధికారులకు అనిపిస్తుందా? ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న కొందరు అధికారులు సిగ్గు పడాలి. మమ్మల్ని ఎన్నితిట్టినా భరించాం. పదవి, అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సొంత రాష్ట్రానికి రాకుండా నన్ను అడ్డుకున్నారు అని పవన్ అవేదన వ్యక్తం చేశారు.

**టీడీపీతో జనసేన కోఆర్డినేషన్ కమిటీ..**

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉంటుందని ప్రకటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకునేందుకు పార్టీ తరపున ఒక కమిటీని ప్రకటించారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్



కు స్పీకర్‌గా పనిచేసిన ఆయన అనుభవం ఇందుకు ఉపయోగపడుతుందన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన జనసేన విస్తృతస్థాయి సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు.

జనసేన పార్టీ ఇప్పటికీ ఎన్డీఏలో భాగస్వామిగానే ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ప్రజలకు బలంగా చెప్పాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులు ఎలాంటి భేషజాలకు పోవొద్దని సూచించారు. 'ఒకరు ఎక్కువ కాదు.. మరొకరు తక్కువా కాదు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడమే ముఖ్యం. పదేళ్ల నుంచి మీరు అండగా ఉన్నారు.. కొంత మంది 2009 నుంచి ఎదురు చూస్తున్నారు.. అది 2024లో సాధిద్దాం. వైసీపీ నాయకులు ఎంత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ఎవరూ గొడవ పెట్టుకోవద్దు. వైకాపాను రాష్ట్రం నుంచి తరిమేసేందుకు ఇదే సరైన సమమం. 2024 ఎన్నికల తర్వాత అధికారంలో భాగస్వామ్యం తీసుకుంటాం. సమయం వచ్చినప్పుడు పవర్ షేరింగ్‌పై మాట్లాడుతాం. ఎన్నికల్లో గెలిచాక రాజు ఎవరో.. మంత్రి ఎవరో తేలుతుంది. జనసేన అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాష్ట్ర దశ, దిశ మారుస్తాం. కొందరు అధికారులు ఇకనైనా పద్ధతి మార్చుకుని.. త్వరలో రాబోయే టీడీపీ, జనసేన.. బీజేపీ ఆశీస్సులతో ఏర్పడబోయే ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులొచ్చాయి.. రాష్ట్రానికి బలమైన భవిష్యత్ ఇవ్వబోతున్నాం అని పవన్ కల్యాణ్ పార్టీ నేతలకు వివరించారు.

## ఉభయసభల్లో చర్చకు టీడీపీ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

నారా లోకేశ్ ఆధ్వర్యంలో.. టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ మేరకు గల్లా జయదేవ్ నివాసంలో తెలుగుదేశం ఎంపీలు భేటీ అయ్యారు. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా చర్చిస్తారు. చంద్రబాబు అరెస్టు, ఏపీలో ప్రస్తుత పరిస్థితులు పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లేలా వ్యూహ రచన చేశారు. వివిధ పార్టీల మద్దతుతో చంద్రబాబు అరెస్టు అంశం ఉభయసభల్లో చర్చకు తీసుకెళ్లేలా కసరత్తు చేశారు. రాజకీయ కక్షతో చంద్రబాబును వేధిస్తున్నారని.. దీనిపై కేంద్రం జోక్యం చేసుకుని అక్రమ అరెస్టులను ఆపాలని ఎంపీలు డిమాండ్ చేశారు. కేంద్రం జోక్యం చేసుకోకుంటే ఏపీని వైసీపీ నాశనం చేస్తుందన్నారు. కాగా, ఇప్పటివరకూ చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగగా.. ఆయన జైల్లో ఉండటంతో తొలిసారి లోకేశ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది.

## టీడీపీ, జనసేనల పొత్తుతో వైసీపీలో వణుకు

(మొదటిపేజీ తరువాయి)

భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. 'స్కిల్ డెవలప్‌మెంట్ ఒప్పందం ఫేక్ అగ్రిమెంట్ అని సీఎం జగన్ ఎలా అంటారు.. , మా దగ్గర అగ్రిమెంట్ కుదుర్చుకున్న డాక్యుమెంట్ ఉంది.. అవసరమైతే జగన్‌కు పంపుతాం. చంద్రబాబు 13 చోట్ల సంతకాలు పెట్టారని ఏదో అంటున్నారు. కేబినెట్ మీటింగ్ వెళ్లేటప్పుడు రిజిస్టర్‌లో సంతకం చేసినా తప్పు అనేలా ఉన్నారు. సీఎం, మంత్రుల సంతకం లేకుండా ఫైళ్లు ఉంటాయా.. గతంలో మంత్రులుగా పని చేసిన బొత్స, ధర్మాన వంటి వారు ఇప్పుడు కేబినెట్‌లో కూడా ఉన్నారు.. సంతకాలు పెడతారో లేదో తెలీదా.. తన మీద ఉన్న కేసులకు జగన్ సమాధానం చెప్పగలరా.., మేం స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన వివరాలన్నీ ఆధారాలతో సహా వెబ్‌సైట్ రూపొందించాం. స్కిల్ కేసులో జగన్‌తో చర్చకు సిద్ధమని లోకేష్ సవాల్ విసిరారు.. సీఎం సిద్ధమా.., ప్రస్తుతం లోకేష్ ఢిల్లీలో ఉన్నారు.. స్పెషల్‌గా ఫ్లైట్ నీకేం కొత్త కాదుగా.. ఫ్లైటేసుకుని ఢిల్లీ వెళ్లి చర్చలో పాల్గొనగలరా.., జగన్ ఆస్తుల కేసులో అధికారులను జైలుకు పంపిన పొన్నవోలు.. ఇప్పుడు స్కిల్ కేసులో అధికారులకేం సంబంధం అంటారేంటని అచ్చెన్నాయుడు నిలదీశారు.



## మాటలు జాగ్రత్త..

చెన్నై,సెప్టెంబర్ 16 : ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని కించపరుస్తూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఎంతటి సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టు ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కే కానీ అది ద్వేషపూరితంగా ఉండకూడదని తెలిపింది.

బాధ్యతలను తెలియజేసేది.. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు సనాతన ధర్మంపై వ్యతిరేకత గురించి డిబేట్ కార్యక్రమాన్ని నిర్వహించడంపై ఎలాంగోవన్ వేసిన పిటిషన్‌పై మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.శేషసాయి మాట్లాడుతూ సనాతన ధర్మం అనేది మన దేశం, మన పరిపాలకులు, తల్లిదండ్రులు, గురువుల పట్ల మన శాశ్వత బాధ్యతను గుర్తుచేసే ధర్మాల సమూహమని పేదల పట్ల దయ చూపించమని చెబుతుందని అన్నారు.

సనాతన ధర్మంపై డిబేట్లా.. ఈ సందర్భంగా ఆయన సనాతన ధర్మంపై డిబేట్లు పెట్టడంపై మరింత తీవ్రంగా స్పందించారు. సనాతన ధర్మం కులవ్యవస్థను ప్రోత్సహించి అంటరానితనాన్ని ప్రేరేపిస్తుందన్న అసత్యాన్ని ప్రజల మనసుల్లో నాటే ప్రయత్నం చేయడాన్ని ఆయన ఖండించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్17 ప్రకారం అంటరానితనాన్ని ఎప్పుడో నిర్మూలించడం జరిగిందని గుర్తుచేశారు.

మనుషులంటే ఒక్కటే.. ఈ దేశంలో అందరూ ఒక్కటేనని ఇటువంటి దేశంలో అంటరానితనాన్ని సహించేది లేదన్నారు. మతం అనేది సహజమైన కల్మషంలేని స్వచమైన విశ్వాసం అనే పునాది మీద నిర్మితమైందని భావ ప్రకటన స్వేచ్ఛ విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉండకూడదన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు

(మొదటిపేజీ తరువాయి)

ఉంటాయన్నారు. 3751 కొత్త ప్రొసిజర్స్ తీసుకుని వచ్చామని మంత్రి చెప్పారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ ఓపీలను 2లక్షల 40 మంది ఉపయోగించుకున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది అడిగి తెలుసుకుంటారు. ఆ తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారు. దీని ద్వారా అరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడం సీఎం జగన్ చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యం. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం సేవలను కూడా వివరిస్తారు. అవసరమైన వారు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలను ఏ విధంగా పొందాలో తెలియజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.60కోట్లకు పైగా గృహాల్లో ఆరోగ్యశ్రీ సేవలను వివరిస్తూ ప్రత్యేక బ్రోచర్‌ను వాలంటీర్లు అందజేస్తారు. పథకం కింద ఎన్ని రకాల జబ్బులకు చికిత్స అందిస్తారు, వైద్యం అందించే ఆస్పత్రులు, వాటి చిరునామాలు, ఇతర వివరాలు ఉంటాయి. ఇందులో వైద్యులు, ఇతర సిబ్బంది ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారు. మందులు కూడా ఉచితంగా ఇస్తారు. అవసరమైన వారిని సమీపంలోని పెద్ద ఆస్పత్రులకు పంపించి, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్ట్

- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదేండ్ల మనోహర్

అమరావతి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): అమరావతిలో జనసేన పార్టీ కార్యాలయంలో విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదేండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వలసలు.. బడి ఈడు పిల్లలపై ప్రభుత్వ దగ్గర ఉన్న లెక్కలను నాదెండ్ల వివరించారు. ఈ ప్రభుత్వంలో సుమారు 2 లక్షలకు పైగా పిల్లల ఆచూకీ తెలియడం లేదు.. సుమారు 3 లక్షల మంది పిల్లల డ్రాపౌట్స్ ఉన్నాయిని ఆయన తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని 3.17 లక్షల కుటుంబాలు వీడి వెళ్లాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు. అత్యధికంగా కర్నూలు జిల్లాలో వలసలు ఎక్కువగా ఉన్నాయి.. సీఎం సొంత జిల్లా కడప నుంచి 21 వేల కుటుంబాలు వలస పోయాయి.. చంద్రబాబు తెలుగు ప్రజలకు బ్రాండ్ అంబాసిడర్.. ఈ ప్రాంతం కోసం చంద్రబాబు చేసిన కృషిని ఎవ్వరూ మరిచిపోకూడదు.. రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్ట్ జరిగింది.. పవన్ వస్తానంటే విమానం ఎక్కడానికి కూడా అనుమతి లభించని పరిస్థితి.. ఫ్లైట్ ఆపేయడం ఏంటంటూ ఆశ్చర్యపోయామని ఆయన అన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం

- మహిళల అభివృద్దే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు
- జెడ్పి చైర్మన్
- 4వ విడత వై. యస్.ఆర్. కాపు నేస్తం పథకం లబ్ధిని జమ చేసిన ముఖ్యమంత్రి
- కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గానికి చెందిన 45 నుండి 60 సం.ల వయసు మధ్య గల మహిళలకు లబ్ధి
- జిల్లాకు చెందిన 7,091 మందికి ఒక్కొక్కరికి రూ. 15,000/- చొప్పున రూ.10.65 కోట్లు లబ్ధి -జే సి



చిత్తూరు, సెప్టెంబర్ 16, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు. శనివారం అర్హులైన కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గానికి చెందిన 45 నుండి 60 సం.ల వయసు మధ్య గల మహిళలకు 4వ విడత వై.



యస్.ఆర్ కాపు నేస్తం క్రింద ఒక్కొక్కరికి రూ.15,000లు చొప్పున ఆర్థిక లబ్ధిని తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి ముఖ్యమంత్రి కంప్యూటర్‌లో బటన్ నొక్కి ప్రారంభించారు.జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చిత్తూరు ఎంపి తో పాటు, జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు, జేసి పి. శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ ఛైర్ పర్సన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, జెడ్ పి వైస్ ఛైర్మన్ రమ్య, లబ్ధిదారులు తదితరులు వర్చువల్ గా వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని, మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి అభ్యున్నతి కి కృషి చేస్తున్నారన్నారు. జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను సామాజిక, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారని, స్వయం సహాయక సంఘాల మహిళలకే కాకుండా 45 సం. ల నుండి 60 సంల లోపు ఉన్న కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గానికి చెందిన మహిళల అభ్యున్నతి గురించి కూడా ఆలోచించి వై. యస్. ఆర్ కాపు నేస్తం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నదన్నారు. ఎం ఎల్ ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కాపు నేస్తం క్రింద ఒక్కొక్క లబ్ధిదారురాలికి 5 సం.లలో రూ. 75,000 లు అందించడంలో భాగంగా 4 విడతలలో రూ.60,000 లబ్ధి చేకూరిందని, రానున్న కాలంలో 5వ విడత లబ్ధిని కూడా అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతికి రూపొందించిన ప్రతి పథకం లబ్ధిని నేరుగా పారదర్శకంగా అక్క చెల్లెమ్మల ఖాతాలకు జమ చేస్తున్నారన్నారు. జే సి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 4వ విడత వై.యస్.ఆర్ కాపు నేస్తం క్రింద అర్హత కలిగిన కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గానికి చెందిన 45 నుండి 60 సం.ల వయసు మధ్య గల మహిళలకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున అందించడం లో భాగంగా జిల్లాలో 7,091 మందికి రూ.10.65 కోట్లు జమ చేశారని తెలిపారు. వై.యస్.ఆర్ కాపు నేస్తం క్రింద 4 విడతలలో ఇప్పటి వరకు 25,444 మంది లబ్ధిదారులకు రూ.38.20 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం పొందిన మహిళలు ఆర్థిక స్వావలంభన పొంది వారి కుటుంబంలో ఆర్థికంగా పరిపుష్టత సాధించేందుకు కృషి చేయాలన్నారు. చిత్తూరు నియోజకవర్గం లోని 943 మంది లబ్ధిదారులకు రూ.1.41 కోట్లు, జి డి నెల్లూరు నియోజకవర్గంలోని 912 మంది లబ్ధిదారులకు రూ.1.37 కోట్లు, కుప్పం నియోజకవర్గంలోని 810 మంది లబ్ధిదారులకు రూ.1.22 కోట్లు, నగరి నియోజకవర్గంలోని 246 మంది లబ్ధిదారులకు రూ.0.37 కోట్లు, పలమనేరు నియోజకవర్గంలోని 1285 మంది లబ్ధిదారులకు రూ .1.93 కోట్లు, పుంగనూరు నియోజకవర్గంలోని 1704 మంది లబ్ధిదారులకు రూ.2.56 కోట్లు, పూతలపట్టు నియోజకవర్గంలోని 1,191 మంది లబ్ధిదారులకు రూ.1.79 కోట్లు మొత్తం 7,091 మంది లబ్ధిదారులకు రూ.10.65 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## వినాయక స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి రోజా



కాణిపాకం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము దేవాదాయ ధర్మాదాయ శాఖ ధర్మ ప్రచార పరిషత్ మరియు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో ధర్మ ప్రచార మాసోత్సవాలు తేదీ – 16.09.2022 న దేవస్థానం ప్రచార రథమును ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ఆర్కే రోజా గారు, మొదటిగా స్వామి వారికి మంత్రివర్యులు పట్టు వస్త్రాలు సమర్పించిన దేవస్థానం ఆస్థాన మండపం నందు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, ధర్మ ప్రచార మాసోత్సవాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుంది, మంత్రివర్యులు గారు రేపు ఉదయం 8:00 గంటలకు కాణిపాకం విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నారు, ఈ కార్యక్రమం నందు పూతలపట్టు శాసనసభ్యులు శ్రీ ఎమ్మెస్ బాబు గారు, మరియు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప గారు, పాల్గొనున్నారు, ఈ కార్యక్రమానికి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరు విచ్చేసి పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

## అవాంఛనీయ సంఘటనలు లేకుండా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

- నగరంలో వినాయక నిమర్జనానికి కట్టమంచి చెరువులో ఏర్పాట్లు -చిత్తూరు ఆర్డీఓ



చిత్తూరు, సెప్టెంబర్ 16, మనం న్యూస్: వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో అధికారుల సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని చిత్తూరు ఆర్ డి ఓ రేణుక అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతి తీసుకుని పట్టణంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, విద్యుత్ తీగలు చూసుకుని, రోడ్లు దెబ్బతినకుండా, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలన్నారు. పట్టణ పరిధిలో కట్టమంచి చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని, 21 వ తేది వరకు నిమర్జన సౌకర్యం కల్పించడం జరుగుతుందని, వినాయక నిమజ్జనం సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ ప్రక్రియను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, పోలీసులు మైక్ లు అనుమతి, నిమజ్జన సమయంలో విగ్రహాల రాక సమయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు విశ్వనాథరెడ్డి, నిత్య బాబు, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారి శేషాద్రి రెడ్డి, గోవర్ధన్, నగర పాలిక అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్, ఆర్టీసీ డిపో మేనేజర్ రూప, ఫైర్, ఇతర అధికారులతో పాటు నగర వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు ఆట్లూరు శ్రీనివాసులు,రామ్ భద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల దర్భ చాప, తాడు ఊరేగింపు



తిరుమల, సెప్టెంబర్ 16, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణానికి ఉపయోగించే దర్భ చాప, తాడు ను టిటిడి అటవీ విభాగం కార్యాలయం నుండి శనివారం డిఎఫ్వో శ్రీ శ్రీనివాసులు, సిబ్బంది ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం శ్రీవారి ఆలయం రంగనా యకుల మండపంలోని శేషవాహనంపై దర్భతో తయారుచేసిన చాప, తాడు ను ఉంచారు. ఈ నెల 18వ తేదీ జరిగే ధ్వజారోహణంలో వీటిని ఉపయోగిస్తారు. ధ్వ జారోహణానికి దర్భ చాప, తాడు కీలకం బ్రహ్మోత్సవాల ఆరంభాని కి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ధ్వజస్తం భంపైకి గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానిస్తారు. రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తం భంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టిటిడి అటవీ శాఖ 10 రోజుల ముందునుంచే కసరత్తు చేస్తుంది. దర్భలో శివ దర్భ, విష్ణు దర్భ అనే రెండు రకాలు ఉండగా, తిరుమలలో విష్ణు దర్భను ఉప యోగిస్తారు. ఇందుకోసం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో వి ష్ణుదర్భ ను టిటిడి అటవీ సిబ్బంది సేకరించారు. దీన్ని తిరుమలకు తె చ్చి తక్కువ ఎండలో వారం రోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి, చాప, తాడు తయారు చేశారు. అటవీశాఖ సిబ్బంది 22 అడుగుల పొ డవు, ఏడున్నర అడుగుల వెడల్పుతో దర్భ చాప, 200 అడుగుల పొడవు తా డు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈ వో లోకనాథం, విజివో బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్కా చెల్లెమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకోవడడానికే వైయస్సార్ కాపు నేస్తం

- వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా జిల్లాలో 2023-24 సం. కు 8512 మంది బలిజ, తెలగ మరియు ఒంటరి సామాజిక వర్గమునకు చెందిన మహిళలకు రూ 12.76 కోట్లు లబ్ది
- తిరుపతి నగర మేయర్



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 16, మనం న్యూస్: నవరత్నాలే కాకుండా మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుకు తెసుకెళ్లాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను అమలులోకి మన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకు రావడం జరిగిందని తిరుపతి నగర మేయర్ డా. శిరీష అన్నారు.శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక నుండి నాలుగో విడత వైఎసార్ కాపు నేస్తం పథకం లబ్ధి మొత్తాని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంక్ ఖాతాలో జమచేసే కార్యక్రమం ప్రారంభించగా స్థానిక జిల్లా కలెక్టరేట్ నుండి తిరుపతి నగర మేయర్ శిరీష , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామి రెడ్డి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. వైయస్సార్ చేయూత, ఆసరా వంటి పథకాలే కాకుండా 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న బలిజ, తెలగ మరియు ఒంటరి కుటుంబాలలో కూడా పేద అక్క చెల్లమ్మలు వుంటారని వారికి కూడా ఆర్థికంగా సహాయం చేస్తే వారి కుటుంబాలు కూడా బాగుంటాయి అనే ఉద్దేశ్యంతో ఏటా 15 వేల చొప్పున ఈ సామాజిక వర్గానికి అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే వెనుకబడిన వర్గాలకు చెందిన పేద మహిళలకు సంక్షేమం తో పాటు ఆరోగ్య భరోసా కూడా కల్పించాలని తెలిపారు. వసతి దీవెన, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలే కాకుండా మేనిఫెస్టోలో లేని మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి లబ్ధి చేకూరుస్తున్నారు అని అని అన్నారు. మహిళలకు సంపూర్ణ ఆరోగ్య దిశగా.. వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని కూడా తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా జిల్లాలో 2023-24 సం. కు 8512 మంది బలిజ, తెలగ మరియు ఒంటరి సామాజిక వర్గమునకు చెందిన మహిళలకు రూ 12.76 కోట్లు నగదును నేరుగా లబ్ధిదారుల ఖా తాలకు నేడు జమ చేశారని అన్నారు. తిరుపతి జిల్లాలో 2020-21 నుండి నాలుగు విడతలలో వైయస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా 30,176 మందికి రూ. 45.26 కోట్లు లబ్ధి మొత్తాన్ని నేరుగా బటన్ నొక్కి మహిళల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అధికారులతో కలిసి అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి, బిసి కార్పోరేషన్ ఏఈఓ బాబు రెడ్డి, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు మద్దతుగా బంగారుపాల్యం మహిళల నిరసన

- మా నాయకుని వదిలిపెట్టండి
- మహిళలు ప్రభుత్వానికి హెచ్చరిక





బంగారుపాళ్యం, సెప్టెంబర్ 16, మనం న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని బంగారుపాలెం మండలంలోని మహిళలు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి 14 ఏళ్లుముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని అక్రమ కేసులు పెట్టి ఇరికించడం మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిరసన దీక్ష అమర నిరాహార దీక్ష చేపడతామని మహిళలు ప్రభుత్వానికి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల చరిత్ర గల వ్యక్తిని నానా ఇబ్బందులకు గురిచేయడము మంచిది కాదని తెలిపారు. అలాగే రాష్ట్రములో ముఖ్యమంత్రిగా ఉన్న ఏ తప్పు చేయకుండా అక్రముగా తప్పులు ఇరికించి రాష్ట్ర ప్రభుత్వం ఆయన రాజమండ్రి జైల్లో వేయడం కనీసం తన కుమారుడైన నారా లోకేష్ నితన భార్య అయిన నర భోలేశ్వరుని కూడా ఆయన దగ్గరికి అడ్డుకోవడంమహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నా భవిష్యత్తు నా పిల్లల కోసం అనే కార్యక్రమంలో భాగంగా మహిళలు బ్యానర్లు చూపిస్తూ విడుదల చేశారు. అనంతరం 116.కొబ్బరి కాయలతో రోడ్డు మీద పూజలు చేసి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్.పి జయ ప్రకాష్. మాజీ ఏఎం చైర్మన్ జై చంద్ర నాయుడు. పార్లమెంటు తెలుగుదేశం పార్టీ 170 గొల్లపల్లి సర్పంచ్ అధ్యక్షులు కోకో ప్రకాష్. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ.ప్రకాష్ సుచిత్ర నాయుడు.మండల ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్. బుస నాగరాజా. తగ్గువారిపల్లి వై సర్పంచి లోహం నాయుడు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు. తెలుగు యువత రమేష్. మాజీ సింగల్ విండో. అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. బాసముల వంశీ.రమణ. తల పట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి.. రాధిక. దేవయాని. సర్పంచులు బాబు. మొగిలి పంచాయతీ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజు.జెసిపి శివ. తెలుగు యువత రైతు నాయకుడు రాజేంద్రనాయుడు. కమలాద్ రెడ్డి. ప్రచార కార్యదర్శి జాకీర్.గీత.అంస వేణి.రాధా. సుజాత. ఉషా ప్రియా.సులోచన పలువురు తెలుగుదేశం పార్టీ మహిళాలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు చవితి వేడుకలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబిలిటేషన్ సెంటర్ నందు శనివారం వినాయక చవితి వేడు కలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బ్రైట్ కేర్ రిహాబి లిటేషన్ సెంటర్ నందు విద్యార్థులకు సాధారణంగా వివిధ రకాల కార్య క్రమాలు నిర్వహించడం ఆనవాయి. అందులో భాగంగానే చవితి వేడుక లు నిర్వహించినట్లు బ్రైట్ కేర్ సెంటర్ స్పీచ్ థెరపిస్ట్ చార్లెస్ (సూర్య) తెలిపారు. సాంప్రదాయాలను పిల్లలకు తెలియజే స్తూ, వినాయకుని ఆశీస్సులు విద్యార్థులకు మెండుగా కలగాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అరిగిలవారిపల్లె శ్రీకృష్ణాష్టమి వేడుకలలో చిత్తూరు ఆర్‌డిఓ



చంద్రగిరి, సెప్టెంబరు 16, మనం న్యూస్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతి అరిగిలవారిపల్లె గ్రామంలో నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో చిత్తూరు రెవిన్యూ డివిజనల్ అధికారి రేణుక శనివారం ఉదయం పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు,పెద్ద ఎత్తున ఘణ స్వాగతం పలికారు. అనంతరం భజన మందిరంలో శ్రీకృష్ణ చిత్ర పటానికి పూల మాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డిఓ రేణుక మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి కట్టుగా ఇంత పెద్ద ఎత్తున శ్రీకృష్ణాష్టమి వేడుకలను 6 వతేది నుంచి21 వరకు 16రోజులు పాటు నిర్వహిస్తున్నారంటే గొప్ప విషయం అన్నారు. ఇలా జిల్లాలో ఎక్కడ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఇంత పెద్ద ఎత్తున గ్రామాల్లో చేయడం గొప్ప విషయం అన్నారు..శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు టిటిడి ఆధ్వర్యంలో పందెళ్ళ,లైటింగ్, పూలు, మెక్ సెట్, 16రోజులు పాటు అరేంజ్ మెంట్ చేశారని గ్రామస్తులు వారికి తెలిపారు.అలాగే తిరుపతిలోని ప్రముఖ వాసుదేవ బంగారు షాపు యాజమాని వాసుదేవ యాదవ్, సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ యాదవ్ తదితరులు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి వెంకటరత్నం, జూ పార్కుడైరెక్టర్ మణియాదవ్,పానేటి చెంగల్రాయులు, గేనే నాగభూషణం, కసాచెంగల్రాయులు, వెంకటరత్నం, డిల్లీశ్వర్, చెంగల్రాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్, బ్యాట్‌మెంట్ క్రికెట్ ఆట పోటీలు సెలక్షన్



బంగారుపాలెం, సెప్టెంబర్ 16, మనం న్యూస్: బంగారుపాలి మండలంలోని విద్యార్థులకు వాలీబాల్ క్రికెట్ బ్యాట్మెంటు పలు మాటలతో. క్రీడాకారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రీడాకారుల పోటీలలో 300 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో ఆటపాటలు నిర్వహించారు. మధ్యాహ్నం వరకు కొనసాగిన క్రీడాకారుల పోటీలలో శ్రద్ధతో క్రీడాకారులు పాల్గొని ఆటపాటలు విజయంతో చేశారు. ఇందులో పాఠశాల విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని పిటి మాస్టర్ గిరిజా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 19 మంది ఎంపిక

కుప్పం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 19 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మి నారాయణ తెలిపారుఈ జాబ్ మేళాలోకాజెంట్ ఈ సర్వీస్ లిమిటెడ్ మరియు ఎలక్ట్రానిక్స్ తయారు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించగా 95 మంది అభ్యర్థులు హాజరయ్యారు ఇందులో 19 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు ఎంపికైన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డా జింకా లక్ష్మి నారాయణ మరియు వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి చేతులు మీదుగా నియామక పత్రాలు అంద జేసినారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అధ్యాపకులు, గణేష్, శ్రీనివాసులు, పెరుమాళ్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన 1,060 పెద్ద వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ

- యువతలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేలా..
- ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కృషి అభినందనీయం
- టీటీడీ ఈఓ ధర్మారెడ్డి వెల్లడి
- వినాయక విగ్రహాల పంపిణీని ప్రారంభించిన టీటీడీ ఈఓ
- భక్తి తత్వంలో చెవిరెడ్డి బాహుబలి
- తిరుపతి నిమజ్జన కమిటీ కితాబు

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 16, మనం న్యూస్: :చంద్రగిరి నియోజకవర్గంలో వినాయక చవితిని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు పర్యావరణ హితమైన కాగితంతో తయారైన 1,060 పెద్ద వినాయక విగ్రహాలను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వినాయక విగ్రహాల తరలింపు





కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఈఓ ను తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. ముందుగా వినాయక ప్రతిమలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుచానూరు మార్కెట్ యార్డ్ వేదికైంది. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పంచాయితీలోని వీధి వీధికి పెద్ద విగ్రహాలు పంపిణీ.. 34 ప్రాంతాల నుంచి 108 గ్రామాలకు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది నుంచి ఈ విగ్రహాల తయారీ ప్రారంభించినట్లు వెల్లడించారు. అందరూ సాంప్రదాయ బద్ధంగా వినాయక చవితి జరుపుకోవాలని కోరారు. పల్లె పల్లె లో పండుగ వాతావరణం నింపేలా, యువతలో ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా చర్యలు చేపట్టామని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఇది ఆనవాయితీగా వస్తోందని వివరించారు. ఈ ఏడాది తుమ్మలగుంటలో నెమలి ఈకలతో సరికొత్త అవతారంలో, ఆకర్షణీయంగా 3౹౦ అడుగుల వినాయకుని ప్రతిమను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ ఈఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి హిందువు జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి. హిందూ ధర్మం పెంపొందేలా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశంలోనే చంద్రగిరి నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. హిందూ ధర్మం పెంచి పోషిస్తున్న చెవిరెడ్డి భాస్కర్ , మోహిత్ రెడ్డిలకు శ్రీ వారు, వినాయక స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. చెవిరెడ్డి చేపడుతున్న కార్యక్రమాలలో ఎవరూ సాటి రారని కితాబిచ్చారు. రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా 1.15 లక్షల మట్టి



విగ్రహాలను అందించడం ఏ ఒక్కరూ చేయలేనిది.. అది కేవలం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. ప్రతి ఇంటికి వినాయక ప్రతిమను అందించడం బృహత్తర కార్యక్రమమని, వినాయక విగ్రహాల తయారీ, పంపిణీలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవను అభినందించారు. యువతలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేలా చేపట్టిన విధానాన్ని ప్రశంసించారు.

### భక్తితతత్వంలో చెవిరెడ్డి బాహుబలి

ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భక్తితతత్వంలో బాహుబలి అని తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ కొనియాడింది. 1060 విగ్రహాల పంపిణీ, 1లక్షా 15 వేల మట్టి విగ్రహాల తయారీని వారు పరిశీలించారు. పల్లె పల్లెలో పండుగ వాతావరణం నెలకొల్పేందుకు చేపట్టిన వినాయక విగ్రహాల పంపిణీ ప్రక్రియను అభినందించారు. ప్రణాళికగా, సాంప్రదాయ బద్ధంగా వినాయక విగ్రహాలు తయారీ, పంపిణీ చేపట్టడం అత్యంత ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. తిరుచానూరు మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీ విద్యా గణపతి నాయుడు, తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, నవీన్ కుమార్ రెడ్డి, మంగాటి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విగ్రహాలను తీసుకెళ్లేందుకు చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

# మీ ఇంటిస్థలాలకు నాదీ బాధ్యత

- వివాదాలతో మళ్ళీ వాటిని దూరం చేసుకోవద్దు
- టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులకు ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి హామీ

తిరుపతి టౌన్,సెప్టెంబర్ 16, మనం న్యూస్: మీ ఇంటి స్థలాలకు నాదీ బాధ్యత. ఏ ఒక్కరినీ నిరాశ పరచను. గతంలో నేను ఛైర్మన్ గా ఉన్నప్పుడు మీకు ఇంటిస్థలాలు ఇప్పించాను. మళ్ళీ నేనే మీకు ఇంటిస్థలాలు ఇప్పించాలని నిర్ణయం తీసుకున్నాను అని టీటీడీ ఛైర్మన్, శాసన సభ్యులు భూమన కరుణాకర రెడ్డి హామీ ఇచ్చారు. పద్మావతి పురంలో నితన నివాసంలో శనివారం సాయంత్రం టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులను తన సొంత మనుషులుగా చూసుకునే వ్యక్తినని ఆయన చెప్పారు. గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, టీటీడీ ఛైర్మన్ గా ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇప్పించిన విషయం ఆయన గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు 15 సంవత్సరాలుగా ఈ సమస్యను పరిష్కరించే ఆలోచన, ప్రయత్నం చేయలేదన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి మరోసారి తనకు అవకాశం ఇచ్చారని, రిటైర్డ్ ఉద్యోగులతో సహా , ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించాలని మనస్ఫూర్తిగా పని చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ విషయం గురించి అనేక సార్లు ముఖ్యమంత్రిని కలసి మొదట 300 ఎకరాల భూమి మంజూరు చేయించానని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఇంటి స్థలాలు ఇప్పించడానికి మరో 250 ఎకరాల భూమి మంజూరు చేయించడానికి ముఖ్యమంత్రి ద్వారా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయించానని ఆయన చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం వద్దని, వివాదాలు సృష్టించుకోకుండా ఇప్పటికైనా సమస్య పరిష్కరించుకోవాలని కరుణాకర రెడ్డి హితవు చెప్పారు.కరుణాకర రెడ్డి హామీతో రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, కరుణాకర రెడ్డి నేతృత్వంలో తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పారు. పూర్ హోం, డైరీ ఫామ్ ఇంటిస్థలాలపై ఉన్న కోర్టు కేసును త్వరగా పరిష్కరించి తమకు న్యాయం జరిగేలా సహాయం చేయాలని వారు కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయ పరంగా ఉన్న ఇబ్బందులు తొలగించడానికి ఏ మేరకు సహాయం చేయవచ్చో ఆమేరకు చేస్తానని ఛైర్మన్ చెప్పారు.



## బోయకొండ అభివృద్ధిలో మరో ముందడుగు

- పర్యాటక కేంద్రంగా బోయకొండ



సోమల, సెప్టెంబర్ 16, మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్బలంతో ఏపీ టూరిజం యండీ కన్నబాబు ఆదేశాల ప్రకారం టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, చిత్తూరు జిల్లా టూరిజం ఆఫీసర్ నరేంద్రబాబు, టూరిజం డీఈఈ శ్రీనివాస్, ఏపీటీఏ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ రమేష్, ఆర్కిటెక్ట్ సుజిత్ లతో కూడిన బృందం బోయకొండలో శనివారమ పర్యటించింది. బోయకొండకు వచ్చే భక్తులకు వినోదం, ఆహ్లాదం కలిగించేందుకు చేయాల్సిన కార్యాచరణపై ఈవో చంద్రమౌళి తో చర్చించారు. బోయకొండ వద్ద సుమారు 20 ఎకరాల స్థలంలో ఫౌంటెన్, రోప్ వే, బోటింగ్, ట్రెక్కింగ్, సాహస యాత్ర, అందమైన పార్కులు, వసతి గృహాలు, హోటల్ మొదలైనవి ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. దీనికి అనువైన స్థలాన్ని అధికారుల బృందం సర్వేయర్ మురళి తో కలిసి పరిశీలించింది. అతి త్వరలో ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించి ఆ ప్రకారం పనులు చేపడుతామని టూరిజం అధికారులు తెలిపారు.

## రూ.50ల కోసం కత్తితో దాడి



మదనపల్లి క్రైమ్, సెప్టెంబర్ 16, మనం న్యూస్: అప్పుగా తీసుకున్న రూ.50 తిరిగి ఇవ్వలేదని ఓ ప్రబుద్ధుడు తన స్నేహితున్ని కత్తితో పొడిచి గాయపరిచాడు. మదనపల్లి మండలంలో శనివారం వెలుగు చూసిన ఘటనపై పోలీసులు బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు. మండలంలోని సిటిఎంకు చెందిన నాగరాజు మద్యం తాగేందుకు మూడు రోజుల క్రితం అదే వీధిలో ఉంటున్న తన స్నేహితుడు ముస్తఫా(40) వద్ద రూ.50లు అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న అప్పు ఇవ్వకపోవడంతో శుక్రవారం రాత్రి ఇద్దరూ గొడవ పడ్డారు. మాట మాట పెరిగి తన వద్ద ఉన్న కత్తితో ముస్తఫాను పొడవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

## మెట్ల పైనుంచి పడి యువరైతు మృతి



మదనపల్లి క్రైమ్, సెప్టెంబర్ 16, మనం న్యూస్: వర్షం పడుతుండడంతో చకచకా మిద్ది దిగే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మెట్ల పైనుంచి కింద పడిన రైతు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. బి కొత్తకోట మండలంలో శనివారం వెలుగు చూసిన విషాదకర ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బి.కొత్తకోట మండలం, మొరంపల్లి కు చెందిన రెడ్డప్పరెడ్డి కుమారుడు యువరైతు బి.మల్లికార్జున రెడ్డి (32) శుక్రవారం రాత్రి వర్షం కురుస్తుండడంతో విద్య పైనుంచి మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబీకులు బాధితున్ని బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు అక్కడి నుంచి వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన చికిత్సలు అందించినా కోలుకోకపోవడంతో శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మల్లికార్జున రెడ్డి మృతి చెందడంతో కుటుంబీకులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనపై బి.కొత్తకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## ఉచితంగా ల్యాప్‌టాప్ అందజేత



కుప్పం, సెప్టెంబర్ 16, మనం న్యూస్: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కేజీబీవీ గుడుపల్లి కి ఉచితంగా ల్యాప్ టాప్ అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఛైర్మన్ సీఈఓ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ గత మార్చిలో పాఠశాల కి ఇచ్చిన మాట ప్రకారం సంస్థ ఉపాధ్యక్షుడు డా.సి.ఉమాపతి గారి సొంత నిధులతో ఈ ల్యాప్ టాప్ అందించడం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక ను పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షుడు సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా ఇంచార్జి హరీష్, అధికార ప్రతినిధి చంద్రబాబు బాబు నాయక్, సభ్యుడు అశోక్, ఉపాధ్యాయులు, పిఈటి స్వాతి మరియ విద్యార్థులు పాల్గొన్నారు.




## పాము కాటేసి గొర్రెల కాపరికి తీవ్ర అస్వస్థత



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 16, మనం న్యూస్ : గొర్రెలు కాయడానికి వెళ్లిన కాపరిని ఓ పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన శనివారం పెద్దమండ్యం మండలంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముసిలికుంట పంచాయితీ దట్టే నాయక్ తండాకు చెందిన సేవే నాయక్ కుమారుడు మూడే దేవేంద్ర నాయక్ (34) రోజు మాదిరిగానే పొలానికి గొర్రెలను తోలుకొని వెళ్ళాడు. అక్కడ చెట్ల మధ్యన ఉన్న విష సర్పం దేవేంద్ర నాయక్ ను కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాధితున్ని పెద్దమండ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు పరీక్షించి అతనికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు.

## అర్హులకు భరోసా వైఎస్ఆర్‌సీపీతోనే

- ఎంపీపీ భాస్కర్ రెడ్డి



సోమల, సెప్టెంబర్ 16, మనం న్యూస్: పుంగనూరు మండల రూరల్ పరిధిలో మంగళం గ్రామ పంచాయతీ మంగళం గ్రామ సచివాలయం నందు అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా వచ్చిన పెన్షన్ లను ఎంపీపీ శ్రీ అక్కిసాని భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.... మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అందుతున్నాయని అన్నారు. కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు రాబోయే రోజుల్లో ఇలా సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచి జరగాలంటే మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మళ్లీ మన వైయస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి గ్రామ రెవిన్యూ అధికారి, సచివాలయాల కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పెన్షన్ లబ్ధిదారులు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన రెడ్డెప్ప రెడ్డి



సోమల, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని వైఎస్ఆర్ సీపీ సదుం మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి శనివారం తిరుపతిలో కలిశారు. శుక్రవారం చిత్తూరు జిల్లాలో మండల పార్టీ అధ్యక్షులను పార్టీ ప్రకటించింది. సదుం మండల అధ్యక్షుడుగా రెడ్డెప్ప రెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలో రెడ్డెప్ప రెడ్డి మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శివా రెడ్డి పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడప

- ఎమ్మెల్సీ భరత్



కుప్పం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : కుప్పం మునిసి పాలిటీకి సంబంధించి స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడపకు కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్సీ భరత్ పేర్కొ న్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మునిసిపాలిటీ లో 5 వార్డు తంబిగాని పల్లిలో లలోఇంటింటీ కి వెళ్ళి పథకాల లబ్ధి పై ఆరాతీసి ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని వివరించారు భరత్ వార్డు లలో పర్యటించి ప్రజలు సమస్యలను అడిగి తెలుసు కొన్నారు సంక్షేమ ప్రదాత జగనన్నఅని తెలిపారు జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హత ఉండి పథ కాలు అందని లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వ పథకాలు అం దేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారుఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ సుదీర్, మునిసిపల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న స్పెషల్ సదరం క్యాంప్



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 16, మనం న్యూస్ : మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో ఈనెల 21, 23 తేదీలలో ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కన్ను, చెవి, ముక్కు, గొంతు, మానసిక జబ్బులకు వైద్య బృందంతో పరీక్షలు నిర్వహిస్తామన్నారుఅనంతరం వైద్య పరీక్షల్లో అర్హత ఉన్నవారికి వైకల్యం నిర్ధారిస్తూ ధ్రువీకరణ ధ్రువపత్రాలను నిర్దేశించిన వ్యవధిలోగా జారీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు పైన కనబరిచిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ ప్రసాదరాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన కమిషనర్

తిరుపతి, సెప్టెంబర్ 16, మనం న్యూస్: ఈ నెల 18న తిరుపతిలో శ్రీనివాససేతు ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో చేయాల్సిన ఏర్పాట్లపై తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఎఎస్ శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఎఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో మొదట మ్యాంగో మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీనివాససేతు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని, అందుకు తగ్గ ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. అక్కడనే ఏర్పాటు చేసిన వేదిక వద్ద విఐపిలకు, మీడియా వారికి కావల్సిన స్నాక్స్, త్రాగు నీరు ఏర్పాటు చేయించాలన్నారు. అక్కడి నుండి ముఖ్యమంత్రి నేరుగా తాతయ్యగుంట గంగమ్మ దర్శనానికి వెలతారని, అందుకోసం ముఖ్యమంత్రి పయనించే మార్గాలను పరిశుభ్రంగా వుంచుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. గంగమ్మగుడి దర్శనం అనంతరం తిరుమలకి బయలుదేరుతారు కనుక, అలిపిరి మార్గము వరకు కాన్వాయ్ ప్రయణించే రోడ్లను చక్కగా వుండేలా చూడాలన్నారు. మరుసటి రోజు ముఖ్య



మంత్రి తిరిగి వెల్లెటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా అధికారులు పాటించేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంతరము కలగకుండా పటిష్ట ప్రణాళికతో ముందుకు వెల్లాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఎఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, సెక్రటరీ రాధిక, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంధ్రరెడ్డి, సంజీవ్ కుమార్, మహేష్, నరేంధ్ర, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంధ్రరెడ్డి, సూపర్డెంట్ పి.రవి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతీ, ఆర్.ఐలు పాల్గొన్నారు.

## ఇంటింటా టిడిపి కరపత్ర ప్రచారంలో కదం తొక్కిన పార్టీ శ్రేణులు



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 16, మనం న్యూస్: నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని తెలియజేప్పేలా తెలుగుదేశం పార్టీ కరపత్ర ప్రచారానికి శ్రీకారం చుట్టింది. శనివారం ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు చిన్న గొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో మండలంలో ప్రతి పంచాయతీలో ఇంటింటా కరపత్ర ప్రచారానికి తెర లేపారు. చిన్నగొట్టిగల్లు పంచాయతీలోని సీనియర్ నాయకులు కొట్టే శివకుమార్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని చంద్రబాబు నాయుడు అరెస్ట్ కూడా అరచేతితో సూర్యుడు ఆపడం లాంటిదేనని అన్నారు. ఈ అడ్డంకులే తెలుగుదేశం పార్టీ గెలుపుకు సోపానాలు కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం చంద్రబాబు నాయుడుకు త్వరలో బెయిల్ మంజూరు కావాలని ఆయన ఆరోగ్యం కోసం శ్రీ ఆంజనేయ స్వామి వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ శేఖర్ గౌడ్, మోహన్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి హైదర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## బాబుకి తోడుగా మేము సైతం రిలే నిరాహారదీక్ష



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 16, మనం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగామేముసైతం రిలే నిరాహార దీక్షలో భాగంగా శనివారం బుచ్చినాయుడుకండ్రిగ మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మండల పార్టీఅధ్యక్షులు సుధాకర్ నాయుడు అధ్యక్షతన నిరాహార దీక్ష నిర్వహించారు. టీడీపీ దీక్షకు మద్దతుగాజనసేన పార్టీ నాయకులుపాల్గొన్నారు. కార్యక్రమానికిముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి హెలెన్ హేమలత, మాజీ ఎమ్మెల్యేయస్విని నాయుడు కుమారుడు యస్విని దిలీప్ పాల్గొన్నారు. చిన్నపాలవేడు వాస్తవ్యులు తమిళనాడు డాక్టర్ పోచమ నేనీ వెంకటేశ్వర్లు దీక్ష కుమద్దతు తెలిపారు. ముఖ్య అతిథులతో పాటు జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, మాజీ మేదర కార్పొరేషన్ చైర్మన్ సుందరయ్య, మహిళ అధ్యక్షురాలు ఉషారాణి, శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, సుబ్బయ్య, బాబు, చెంచు రామా నాయుడు, మధు నాయుడు, మనోహర్ నాయుడు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ కన్వీనర్లు తదితరులు జగన్ అరాచక పాలన పై ధ్వజమేత్తారు. విజనరీ ఉన్న చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు. కేవలం కక్ష సాధింపు కోసం అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టుకు పునుకోవడం అప్రజాస్వామిక మన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో జగన్‌కి తగిన గుణపాఠం చెబుతారన్నారు.కార్యక్రమంలోటీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ రాళ్లు తగిలి చికిత్స పొందుతున్న చిన్నారి మృతి

- నిర్లక్ష్యానికి మూల్యం ఒక చిన్నారి ప్రాణం




శాంతిపురం, సెప్టెంబర్ 16, మనం న్యూస్: శాంతిపురం మండలం కర్లగట్ట పంచాయతీ చీమలపల్లి గ్రామ సమీపంలోని వీరభద్ర స్వామి ఆలయం వెనుక వైపున బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం కొరకు గురువారం గుట్టను బ్లాస్టింగ్ చేయగా అదే సమయంలోని మంజునాథ్ రాజేశ్వరి కుమార్తె చైత్ర ఇంటి ముందర చదువుకుంటుది. బ్లాస్టింగ్ తో పైకి లేచిన రాళ్లు చిన్నారికి తగిలి తీవ్రంగా గాయపడింది. గురువారం సాయంత్రం టవర్ నిర్మాణం కోసం గ్రామ సమీపంలో గుట్టకు బ్లాస్టింగ్ చేయటం వల్ల రాళ్లు చిన్నారికి తగిలి తీవ్రంగా గాయపడిన పాపను చికిత్స నిమిత్తం పీఈఎస్ వైద్య కళాశాల ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం చేర్పించారు.పాప చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతూ శనివారం తుది శ్వాసను విడిచింది.పాప మరణించిన వార్త విని వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్తుల యొక్క బాధకు అవధులు లేకుండా పోయాయి.కొందరి నిర్లక్ష్యం వల్ల నా పాప చనిపోయిందని దీనికి ఏ విధంగా న్యాయం చేస్తారని బాధతో పాప తల్లిదండ్రులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. మాకు ముందస్తుగా సమాచారం తెలిపినట్లైతే మా పాపకు ఇలా జరిగేది కాదు కదా ఇప్పుడు తను మాతో ఉండేది కదా అని అన్నారు ఇప్పుడు పోయిన ప్రాణాన్ని ఎవరు తీసుకొస్తారు అన్నారు.ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి ప్రాణాలు కాపాడుకునే వాళ్ళమని వారు ఆవేదన చెందారు నిర్మాణ కారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదం చోటుచేసుకుందని వాపోయారు.

## ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మేళాగారం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 16, మనం న్యూస్: విజయవాడలోని ర్వహిస్తున్న లీఆఫీ 17వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి శ్రీకాళహస్తి నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి దేశ నలుమూలల నుంచి సుమారుగా 2500 మంది ముఖ్యమైన డెలిగేట్స్ పాల్గొన్నారు. ప్రముఖులు పలు ఆర్థిక అంశాలు మాట్లాడటం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన భా జ పా నేత, రాజ్యసభ సభ్యులు జి. వి. ఎల్. నరసింహ రావు సమస్యలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లీఆఫీ జనరల్ సెక్రటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పలు అంశాలపై ప్రసంగించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి

- జేసి, ఎస్పీ





రేణిగుంట/తిరుపతి, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల సెప్టెంబర్ 18, 19 తేదీన తిరుపతి, తిరుమల పర్యటనలో తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు -2023 సందర్భంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం, తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లి దర్శనం, తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో వారి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ సూచించారు.శనివారం ఉదయం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలోలో రేణిగుంట విమానాశ్రయంలో అధికారులు చేపట్టాల్సిన విధులుపై జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. జెసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన తేది 18.09.23న మ. 3.15 గం. రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 3.50గం. లకు శ్రీనివాస సేతు ప్రారంభోత్సవం, ఎస్ వి ఆరట్స్ కళాశాల నూతన హాస్టల్ భవనాల ప్రారంభ శిలాఫలకం ఆవిష్కరణ మరియు టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం సా. 04.30 గం.లకు తాతయ్య గుంట గంగమ్మ తల్లి గుడి చేరుకుని 5.40 గం.లకు తిరుమల చేరుకుని వకుళమాత అతిథి గృహం, రచన అతిథి గృహాలను ప్రారంభించి, శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకుంటారు.రాత్రి 7.45 గం. లకు బేడీ ఆంజనేయస్వామిని దర్శించుకుని శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుని, టీటీడీ క్యాలండర్ 2024 ను ఆవిష్కరించి, పెద్ద శేష వాహనసేవలో పాల్గొని శ్రీ పద్మావతి అతిథి గృహంలో రాత్రి బస చేయనున్నారని తెలిపారు. ఈ నెల 19 న ఉదయం మరో మారు తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఉదయం 7:35 కి తిరుమల నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ఉ.9.00 గంటలకు ఓర్వకల్ విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లనున్నారని, భద్రతా ఏర్పాట్లు పగడ్బందీగా వుండాలని సూచించారు. వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ రూమ్, అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎస్పి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని విధులు కేటాయించిన పోలీస్ అధికారులకు, పోలీసులకు భద్రతపై పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన కొనసాగే రహదారులను, ప్రదేశాలను పూర్తి స్థాయిలో జేసి, ఎస్పీలు జేఈఓ టీటీడీ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత లతో కలిసి పరిశీలించి మరోమారు సాయంత్రం కలెక్టరేట్ లో విధులు కేటాయించిన అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి కోదండ రామిరెడ్డి, ఆర్డీఓలు కనక నరసారెడ్డి, రామారావు, ఏర్పోర్ట్ సిఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఎస్పీలు కులశేఖర్, డిఎస్పీలు భవ్యశ్రీ, గిరిధర్, రవీంద్ర రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి చెన్నయ్య, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఇన్స్పెక్టర్ రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో గడప గడప మన ప్రభుత్వం జయప్రదం చేయండి



కుప్పం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ సుదీర్ అన్నారు మున్సిపాలిటీ నందు జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ చేపడుతున్న గడపగడపకు కార్యక్రమం ఆదివారం మున్సిపాలిటీ నందుగడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 14 వ వార్డు మరియు 15 వ వార్డు లలో ఉదయం 07.00 గంటలకు కొత్తపేటలో వెలసియుండు శ్రీ పెద్దపులిగంగమ్మ గుడి దగ్గర పూజ కార్యక్రమం చేసి కార్యక్రమం ప్రారంభమవుతుంది, మున్సిపల్14వ వార్డు కౌన్సిలర్ మొదటి వైస్ చైర్మన్ శ్రీ బి. మునస్వామి ,మరియు 15 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బి. తిలగవతి గారి ఆధ్వర్యంలో జరుగును,అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, మరియు రెండవ వైస్ చైర్మన్ శ్రీ డి.హాఫీజ్ హాజరవుతారు కావున మున్సిపాలిటీకి లోని,మరియు నియోజకవర్గం లోని స్టేట్ చైర్మన్ , రెస్కో చైర్మన్, ఏఎంసి చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, ద్రావిడ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, వార్డు ఇంచార్జ్ లు నాలుగు మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైఎస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు, స్టేట్ డైరెక్టర్లు,టౌన్ బ్యాంక్ చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్, మున్సిపల్ కోఆపష్న్ సభ్యులు, మరియు అడ్వైజరీ కమిటీ మెంబర్లు, గంగమ్మ గుడి చైర్మన్ మైనారిటీ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ఆంజనేయ గుడి చైర్మన్, షాది మహల్ చైర్మన్, అధికార ప్రతినిధి, మైనారిటీ యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు,వక్స్ బోర్డ్ సభ్యులు,బిఎస్ఎన్ఎల్ కమిటీ మెంబర్స్, వివిధ మాజీ చైర్మన్లు, మున్సిపాలిటీ కో కన్వీనర్, మహిళా పార్టీ అధ్యక్షురాలు మరియు మైనార్టీ విభాగ పార్టీ అధ్యక్షురాలు, బిల్డింగ్స్ సొసైటీ చైర్మన్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్లు, ప్రచార కార్యదర్శి, వివిధ శాఖల మాజీ చైర్మన్లు, నూతనంగా వేసిన మున్సిపాలిటీ వార్డు కమిటీ మెంబర్లు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా పార్టీ ప్రెసిడెంట్లు, నూతనంగా ఎన్నుకోబడిన సచివాలయ కన్వీనర్లు, మరియు గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు, మున్సిపల్ ప్రచార కార్యదర్శి, వక్స్ బోర్డ్ డైరెక్టర్ లు, యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు, వివిధ మాజీ చైర్మన్లు, మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్లు, విద్యార్థి విభాగ అధ్యక్షులు, సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ సుదీర్ కోరుతున్నారు

## చెరువుల ఆక్రమణలపై సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య






కర్నూలు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): చెరువుల ఆక్రమణ లకు సంబంధించి రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి మరియు నీటిపారుదల సలహా మండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ జె.సుధాకర్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ సిహెచ్. శిరోమణి మద్దయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెరువుల ఆక్రమణ ల గురించి పాణ్యం, కోడుమూరు శాసనసభ్యులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లేవనెత్తారు..ఈ అంశంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ వచ్చే వారం చెరువుల ఆక్రమణ పై రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు..చెరువులు, కాలువల్లో ఎక్కడైనా అక్రమంగా పట్టాలు పొంది ఉంటే ఆ వివరాలను రాతపూర్వకంగా ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని జేసీ స్పష్టం చేశారు.గార్గేయ పురం చెరువు ఆక్రమణ లను చర్యలు తీసుకోవాలని కర్నూలు ఆర్డీవో కు ఆదేశాలిచ్చామని జేసీ పేర్కొన్నారు.. జిల్లాలో కుర్ర జొన్న రాగి పంటలను బాగా ప్రమోట్ చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వమిచ్చే రాగులను కార్డుదారులు తీసుకోవటం లేదని, వాటిని తీసుకునేలా అవగాహన కల్పించాలని జెసి సివిల్ సప్లైస్, అగ్రికల్చర్ అధికారులను కోరారు.పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తాండ్రపాడు చెరువు గురించి గత 3 ఏళ్ల నుంచి పత్రికల్లో ఇష్టం వచ్చినట్లు రాస్తున్నా, మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదని, తాండ్రపాడు చెరువులో కట్టలు కట్టడం, చెట్లు పెంచుతున్నా కూడా అధికారులు ఎందుకు ప్రతిఘటించడం లేదని ప్రశ్నించారు.. గత 20 ఏళ్ల నుండి ఏ స్థాయిలో నీటి నిల్వలు ఉన్నాయో పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ చెరువుల పరిరక్షించాలని గార్గేయ పురం చెరువు గురించి ప్రస్తావించారు.. గార్గేయ పురం చెరువు విస్తీర్ణం ఎంత? గంగమ్మ చెరువు ఇరిగేషన్ శాఖ దా లేక ప్రైవేట్ దా ఇరిగేషన్ శాఖ అధికారులు స్పష్టం చేయాలని కోరారు..ఈ అంశాలపై ప్రజా ప్రతినిధులుగా తమ పైన ఆరోపణలు చేస్తున్నారని, అధికారులు వాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించారు. అదే విధంగా వెంకాయ పల్లె వెనుక భాగాన నందనపల్లె వద్ద ఇరిగేషన్ కెనాల్ కూడా ఆక్రమణకు గురి అయిందని ఎమ్మెల్యే అధికారుల దష్టికి తెచ్చారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి మాటాడుతూ కళ్ళెదురుగానే చెరువులను ఆక్రమిస్తున్నారని, గంగమ్మ చెరువులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, ప్రస్తుతం గార్గేయపురం చెరువు మీద కూడా కన్నేశారని తెలిపారు.ఇతర అంశాలపై కూడా ఎమ్మెల్యేలు సమావేశంలో చర్చించారు..ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్టు క్రింద మిరప పంట వేశారని, ఫిబ్రవరి వరకు నీరు అందించాలని ఎమ్మెల్యే కోరారు....ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని చెన్నాపురంకు సరిపడా నీరు అందజేయాలన్నారు. ఇరిగేషన్ అధికారులు వివరణ ఇస్తూ చెన్నాపురంకు 250 క్యూసెక్కుల నీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. పందికోన రిజర్వాయర్ కింద ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కాలువలు తవ్వలేదని, వాటిని తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.కె.సి.కెనాల్ కింద రైతులు ఇప్పటికే పంటలేసుకున్నందున, కనీసం ఒక తడి నీటిని అయినా అందించాలని పాణ్యం శాసనసభ్యులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుంగభద్ర నుంచి మనకు వచ్చే నీటిలో ఎంత రేషియో ఇస్తున్నారు? మనకు రావాల్సిన రేషియో మనకు ఇస్తున్నారా? అని పాణ్యం ఎమ్మెల్యే ఇరిగేషన్ ఎస్ఈ ని ప్రశ్నించారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్ లో 93 టీఎంసీ నీరు ఉంది..ఇందులో మన రేషియో గా 4 నుండి 4.5 టిఎంసి వరకు వస్తుందని ఎస్ ఈ ఇరిగేషన్ సమాధానమిచ్చారు. మనకు విడుదల చేసిన నీటిని కర్ణాటక బార్డర్ లో రైతులు వాడుకున్న తర్వాత మన కు రావడం వల్ల మన రేషియో ప్రకారం మనకు నీరు అందక మన రైతులకు న్యాయం జరగడం లేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు..మనకు రావలసిన నీరు మనకు వచ్చేలా తుంగభద్ర బోర్డు మీటింగ్లో చర్చించి నీరు తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కావేరి సీడ్స్ తో మోసపోయిన రైతుల కు నష్ట పరిహారం గురించి జిల్లా అగ్రికల్చర్ అధికారిని ఆరా తీశారు. కల్లూరు మండలంలో పశువుల ఆసుపత్రి కి మరమ్మతులు చేయించాలన్నారు.కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి రేమట, పులకుర్తి, మునగాల గ్రామాలోని రైతులు పంటలు వేశారని, ఒక పంటకైనా నీరు ఇవ్వాలని, తుంగభద్ర క్రింద పై పొలం ఉన్నవారికి నీరు బాగా వస్తున్నాయని, క్రింద ఉన్న వారికి సరిపడా నీళ్లు వదిలేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.. అధికారులు వివరణ ఇస్తూ కోడుమూరు పరిసరాలలోని పొలాలకు 70 క్యూసెక్కులు ఇచ్చామని, ఇంకా ఎక్కువ నీరు ఇవ్వడానికి పులకుర్తి స్కీమ్ పెట్టడం జరిగిందన్నారు. కొత్తపల్లి చెరువు ద్వారా ఐదు వందల నుంచి వెయ్యి ఎకరాల సాగు నీరు అందిస్తుందని సదరు చెరువును కూడా 77 చెరువుల పథకంలో కలిపేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. గూడూరు మండలానికి గతంలో పత్తి ఇన్సూరెన్స్ రాలేదని, పక్కనే ఉన్న పర్ల గ్రామానికి వచ్చి,గూడూరు మండలంలోని నాగులాపురం, పెంచికల పాడు గ్రామాలకు రాలేదని, పక్కపక్కనే ఉన్న గ్రామాలకు రాకుంటే ఎలా అని జిల్లా అగ్రికల్చర్ అధికారిని ప్రశ్నించారు..వెదర్ స్టేషన్ ను బట్టి ఉంటుందని, విలేజ్ యూనిట్గా వాతావరణ ఆధారిత బీమా మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపుతామని డి ఎ ఓ సమాధానం ఇచ్చారు.ఎన్ ఎల్ ఎం కింద రైతులకు అర్బన్ ప్రాపర్టీస్ మార్ట్ గేజ్ చేయాలంటున్నారని, బ్యాంకర్లతో మాటాడి రూరల్ ప్రాపర్టీస్ కు మార్ట్ గేజ్ చేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని కోరారు.ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో మల్యాల, ముచ్చుమర్రిలో ఉన్న నీటిని కేసీ కెనాల్ కు అందించేలా తీర్మానం చేశారాన్నారు. కెసి కెనాల్ కింద ఇప్పటికే 80 వేల ఎకరాలకు మొదటి తడి, రెండవ తడి నీటిని అందించామని, కేసి కెనాల్ కు శ్రీశైలం బ్యాక్ వాటర్ ని కూడా తీసుకుంటున్నామని శ్రీశైలం డ్యాం లో 93 టీఎంసీల నీరు మాత్రమే ఉందని, ఉన్న నీటితో ఆరుతడి పంటను వేసుకోవాలని రైతులకు కూడా సూచించామన్నారు. టిబి డ్యామ్ ద్వారా వచ్చే నీరు కూడా సరఫరా చేస్తున్నామని ప్రస్తుతం నీరు ఆదోని నుండి కోడుమూరు వరకు ప్రవహిస్తుందన్నారు. టి.బి డ్యాం లో కూడా 66 టీఎంసీల నీరు మాత్రమే ఉందని తెలిపారు.సమావేశంలో జిల్లా అగ్రికల్చర్ అధికారి వరలక్ష్మి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలలో నారాయణ విద్యార్థుల ప్రతిభ



కుప్పం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి ఎన్టీఆర్ క్రీడా మైదానంలో మండల స్థాయిలో జరిగిన స్కూల్ ఎస్ జి ఎఫ్ గేమ్స్ సెలక్షన్ లో వివిధ రకాల క్రీడా పోటీలకు ఎంపిక జరిగింది. ఈ పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థులు అండర్ 14, అండర్ 17 విభాగాలలో మొత్తం 15 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, ఏజీఎం అవధానం ఫణికుమార్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కాలేజ్ ఏజిపిఎం బాలక్రిష్ణ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్, ఏఓ నరేష్, హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓజోన్ దినోత్సవం



కుప్పం, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్పం నందు సెప్టెంబర్ 16 వ తేదీ ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని సైన్స్ విభాగం వారు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.జింకా లక్ష్మీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రా ణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుకోవడానికి చెట్లను విరివిగా నాట డం పెంచడం వంటివి చేయాలి. అలాగే మోటారు వాహనాల నుండి వెలువడే వాయువుల ద్వారా, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మం ది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని ఓజో న్ వివిధ కర్మాగారాల నుండి వెలువడే వినాశకర వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణ చర్యలు చేపట్టడం లాంటి వాటికి ప్రతి విద్యార్థి సమాజ పౌరులకు అవగాహనా కల్పించాలని హితవు పలుకుతూ కళాశాల ఆవరణలో చెట్లను నాటడం జరిగింది. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వినారాయణమూర్తి మాట్లాడుతూ ఓజోన్ పొర విపరీత కాలుష్యం కా రణంగా దెబ్బతినే ప్రమాదమున్నది దాని మూలంగా మనుషులకు కాన్స ర్, చర్మ వ్యాధులు, కంటి చూపులు పోగొట్టుకోవడం లాంటి సమస్యలకు దూరంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఓజోన్ పొర సంరక్షణకు పర్యావర ణాన్ని కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతి భ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరి గిం ది. కార్యక్రమంలో అధ్యాపకులు .ఎన్ గణేష్, అపర్ణాదేవి, ఎన్. శ్రీనివా సులు, సోమశేఖర్, హేమలత, వెన్నెల తదితర అధ్యాపకులు అధ్యాపకేత రులు విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వినాయక చవితికి నిబంధనలు పాటించాలి



మంత్రాలయం, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాల ప్రజలు నిబంధనలు పాటించాచి పోలీసులకు సహకరించాలని ఎస్సై వేణుగోపాల్ రాజు సూచించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్ లో మండలంలోని గ్రామ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయ మంటపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యువత పోలీసు నిబంధనలు ఉల్లంఘించ కుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని కోరారు.

# నాలుగవ విడత ఆర్థిక సాయంగా పేద మహిళలకు రూ.2.26 కోట్లు జమ

- కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్





కర్నూలు, సెప్టెంబరు, 16, మనం న్యూస్ : జిల్లాలో వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా వరుసగా నాలుగవ విడత ఆర్థిక సాయంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 1510 మంది పేద మహిళలకు రూ.2.26 కోట్లు వారి ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. శనివారం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కు లాలకు చెందిన అర్హులైన 3,57,844 మంది అక్క చెల్లెమ్మలకు నాలుగవ విడత ఆర్థిక సహాయంగా రూ.536.77 కోట్ల రూపాయల మొత్తాన్ని బటన్ నొక్కి ప్రత్యక్ష ప్రసారం ద్వారా సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ డా.మధుసూధన్, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, డిఆర్ఓ మధుసూదన్ రావు తదితరులు ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాపు నేస్తం ద్వారా రాష్ట్రంలో 45 సం.ల నుండి 60 ఏళ్ల లోపు వయస్సు ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన పేద మహిళలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.. మహిళలు స్వశక్తితో ఎవరి మీద ఆధార పడకుండా సొంతంగా వ్యాపారాలు నిర్వహించుకొని స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఈ పథకం ద్వారా 2019-20 లో 1184 మందికి రూ. 1.77 కోట్లు, 2020-21 లో 1240 మందికి రూ 1.86 కోట్లు, 2021-22లో 1419 మందికి రూ.2.13 కోట్లు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. ఈ ఏడాది 1510 మంది పేద మహిళలకు రూ.2.26 కోట్లు అందించడం జరిగిందని కర్నూలు పార్లమెంటు సభ్యులు వివరించారు. ఎమ్మెల్సీ డా.మధుసూదన్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పారదర్శకంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేస్తోందన్నారు. సాంకేతిక కారణాల వల్ల లబ్ధి పొందని వారి దరఖాస్తులను పరిశీలించి ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం జరుగుతోందన్నారు.కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాలంబన, మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతోందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కాపుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతోగానో కషి చేస్తోందన్నారు.వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా వరుసగా నాలుగవ విడత ద్వారా జిల్లాలోని కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల మహిళలకు ఆర్థిక సాయంగా జమైన నగదు వివరాలు నియోజికవర్గాల వారీగాఆదోని నియోజకవర్గానికి సంబంధించి 234 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.35.10 లక్షలు జమ,ఆలూరు నియోజకవర్గానికి సంబంధించి 74 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.11.10 లక్షలు జమ,కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి 193 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.28.95 లక్షలు జమ, కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి 325 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.48.75 లక్షలు జమ,మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి 35 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.5.25 లక్షలు జమ,పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 261 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 39.15 లక్షలు జమ,పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి 321 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.48.15 లక్షలు జమ,ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి 67 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10.05 లక్షలు జమ, అనంతరం జిల్లాలో 1510 మంది లబ్ధిదారులకు కర్నూలు పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతుల మీదుగా రూ.2.26 కోట్ల మెగా చెక్కును అక్క చెల్లెమ్మలకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ సిహెచ్.శిరోమణి మద్దయ్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.నాగేశ్వర రావు, ఏపి ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జీడి.కల్పన, ఏపి జంగం కార్పొరేషన్ డైరెక్టర్ జంగం రేవతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భూమికి రక్షణ గొడుగు ఓజోన్ పొర

- ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్లో ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్) : ఓజోన్ పొర భూమికి రక్షణ గొడుగు లాంటిదని ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో శనివారం హెచ్ఎం అధ్యక్షతన అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఓజోన్ పొర భూగోళం చుట్టూ ఆవరించి సూర్యుడి నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడకుండా అడ్డుగా ఉండి సమస్త జీవరాసులను కాపాడుతుందని తెలిపారు. చెట్లను విరివిగా పెంచి ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఓజోన్ క్షీణత వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రకతి ప్రేమికుడు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఏటా సెప్టెంబర్ 16న జరుపుకునే అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ప్రాముఖ్యత, చరిత్రను వివరించారు. ఓజోన్ పొరను రక్షించుకునేందుకు ప్లాస్టిక్, ఏసీలు, ఫ్రిడ్జ్ ల వాడకాన్ని తగ్గించాలని, కత్రిమ రసాయనాలతో తయారైన నిత్యావసర వస్తువులు కాకుండా, సహజ పదార్థాలతో తయారుచేసిన వస్తువులను ఎక్కువగా వినియోగించాలన్నారు. అలాగే సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్, కాలుష్య రహిత వాహనాలు, యంత్రాలను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, సుజాత, వనజాక్షి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి గెలుపునకు కృషి చేస్తా

- వరుసగా నాలుగోసారి కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు



హొళగుంద, సెప్టెంబర్ 16, మనం న్యూస్: పార్టీ అధిష్టానం పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి వరుసగా నాలుగోసారి వైసీపీ మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి గుమ్మనూరు జయరాంకి ధన్యవాదాలు తెలుపుతూ. పార్టీ కోసం, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కషి చేస్తానని హొళగుంద మండల వైసీపీ కన్వీనర్ ఎం. షఫీఉల్ల అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు మండల వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ నుండి ర్యాలీ నిర్వహించి, వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కన్వీనర్ షఫీఉల్ల స్వగహానికి చేరుకొని బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కన్వీనర్ పదవి బాధ్యతలు నిర్వర్తించడం కత్తిమీద సాము లాంటిది అని, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు షఫీఉల్ల నాయకులు మరియు కార్యకర్తలందరిని కలుపుకుంటూ తన కర్తవ్యం నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు ఈసా, ఎంపీటీసీలు మల్లికార్జున, శేక్షవలి, నాయకులు గిరి, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జాకీర్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన టెంకాయల వేలంపాట



గోనెగండ్ల, సెప్టెంబర్ 16, (మనంన్యూస్) : గోనెగండ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ చింతల ముని నల్లారెడ్డి స్వాముల వారి ఆలయం నందు దశమి ఉత్సవం సందర్భంగా ఆలయ అభివద్ధికి గాను టెంకాయల వేలంపాట వెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు. గోనెగండ్ల ఎమ్మిగనూరు ఆదోని బళ్ళారి నుండి టెంకాయల వ్యాపారస్తులు వేలంపాటలో పాల్గొన్నారు.కమిటీ నిర్వహించిన వేలం పాటలో బళ్లారి పట్టణానికి చెందిన లక్ష్మి ఆరు రోజులకు.1,60,000 రూపాయలకు వేలం పాటను దక్కించుకుంది. టెంకాయలు జత 60 రూపాయలుగా కమిటీ వారు నిర్ణయించారు.రేపు నెల 3వ తారీకు నుండి 8 వ తారీకు వరకు అమ్ముకోవాల్సిందిగా అనుమతి ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దీనికి విరుద్ధంగా గోనెగండ్ల గ్రామ దుకాణదారులు మూడు నుండి ఎనిమిదో తేదీ వరకు ఎవరైనా టెంకాయలు అమ్మినట్లు తెలిసిన ఆలయ కమిటీ వారు తెలియజేసిన ప్రకారంగా పోలీసు వారి సమక్షంలో జరిమానా విధించి దుకాణాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఇది గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రంగముని, భాస్కర్ రెడ్డి, దొర బాబు నాయుడు,పూజారి చంద్రశేఖర్, కౌలుట్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు పూజారి ఓబులయ్య, కౌలుట్లయ్య, లక్ష్మయ్య, మల్లకల్, గుడి పూజారులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పకడ్బందీగా నిర్వహించండి

జూపాడు బంగ్లా సెప్టెంబర్ 16, (మనం న్యూస్) : రీ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ బి పుల్లయ్య యాదవ్ అధికారులకు సూచించారు. ఆయన శనివారం మండలంలోని తంగడంచ గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు. పగడ్బందీగా సర్వే నిర్వహించి రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలకష్ణ వీఆర్ఏ ఆంజనేయులు సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బుగ్గన





కర్నూలు, సెప్టెంబర్ 16,మనం న్యూస్ : కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించేందుకు పర్యటిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,జిల్లా ఎస్పీ కష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ముందుగా హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తూ హెలిప్యాడ్ వద్ద లెవలింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అదే విధంగా హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరకు రెండు ప్రక్కల బ్యారికేడింగ్ చేయించాలని ఆర్ అండ్ బిఎస్ఈని అదేశించారు. హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరకు ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తుకి చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. హెలిప్యాడ్, వేదిక స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన టెంట్స్, మొబైల్ టాయ్లెట్స్, అదే విధంగా త్రాగునీటి సరఫరాకి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి వేదిక ప్రాంతానికి వచ్చే మార్గంలో రోడ్ లెవెలింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఎస్ఈ ని అదేశించారు. అదే విధంగా రోడ్డు మార్గంలో ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని, రోడ్డు వెడల్పు కూడా పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైలాన్ ప్రారంభించే ప్రదేశములో రోడ్డు మార్గం లెవెలింగ్ చేయించాలని, చుట్టూ డబుల్ బ్యారికేడింగ్ వేయించాలని, ప్రజలకు ఎండ తగలకుండా షామియానా వేయించాలన్నారు. పంప్ హౌజ్ భవనాన్ని పరిశీలిస్తూ పవర్ సప్లై, మోటార్ కెపాసిటీ, డిస్చార్జ్ కెపాసిటీ యొక్క వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయండి

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



క్రిష్ణగిరి, సెప్టెంబర్, 16, మనం న్యూస్ : ఈనెల 19వ తారీకుక్రిష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామం నందు పంప్ హౌస్ నుండి 68 చెరువులకు నీరుమళ్లించే ఎత్తిపోతల పథకంప్రారంభోత్సవానికి వస్తున్నముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరి పట్టణంలోని సహకార సొసైటీ కార్యాలయం నందు ఎంపీపీ కంగాటి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ క్రిష్ణగిరి, వెల్దుర్తి,తుగ్గిల, పత్తికొండ, మండలాల్లో ఉన్న చెరువులన్నింటికీ జలకల రాబోతుందని, పశ్చిమ ప్రాంత రైతుల కల నెరవేరబోతుందని హర్షం వ్యక్తం చేశారు.లక్షల ఎకరాలకు సాగునీరు,తాగునీరు వసతి అందుతుందని పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడనికొనియాడారు. ఈ బహుత్తరమైన కార్యక్రమాన్ని ఘనంగా క్రిష్ణగిరి మండల నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో క్. ఆర్.బి. వెంకట రాముడు, సహకార సొసైటీ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి, కటారి కొండ మాధవరావు, మండల కన్వీనర్ ఆర్.లక్ష్మి కాంత్ రెడ్డి, గుడంపాడు శ్రీనాథ్ రెడ్డి, సి హెచ్ ఎర్రగుడి భీమ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కటార్ కొండ సురేష్, సుదర్శనం, ఆచారి తిమ్మరాజు, సుభాష్, చిన్నయ్య, అమకతాడు బాలు, శేఖర్, శేఖర్ రెడ్డి,మధుసూదన్ నాయుడు, రామానాయుడు, పుట్లూరు కాంత్ రెడ్డి, శేషురెడ్డి, ఎరుకల చెరువు ప్రహ్లాద్, మధు ఆగవేలి తెలుగు వెంకటేష్, కోయిలకొండ శంకరయ్య, గోవిందరాజులు, బాలు, చిట్యాల బాల, ఈశ్వరయ్య, తోర్నోడు దస్తగిరి, రామచంద్రుడు, క్రిష్ణగిరి జైరామ్ రెడ్డి, డీలర్ నారాయణ, జింకల చిన్నన్న,హుస్సేన్ సాహెబ్, కరకుంట నాగేశ్వర్ రెడ్డి, కార్యకర్తలుపాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

- హుసేనాపురం గడప గడపలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివద్ధి వైసిపి ప్రభుత్వ పాలనతోనే సాధ్యపడుతుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో సర్పంచు చంద్ర గోవర్ధనమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గడిచిన నాలుగేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలు, చేకూరిన లబ్ధి గురించి వివరించి నవరత్న పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో పొందుపరిచిన సంక్షేమ పథకాలన్నింటిని తూచా తప్పకుండా నెరవేర్చారన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఇంతలా పరితపిస్తున్న ముఖ్యమంత్రిపైప్రతిపక్షాలు, పచ్చ మీడియా బురదజల్లుతున్నాయన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, పేద ప్రజల జీవితాలు బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో సీఎంగా మళ్లీ జగనన్నను చేసుకోవాలన్నారు. హెూకార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జడ్పిటిసి సభ్యులు రంగనాథ్ గౌడ్, తహసిల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ లోటర్ భాష, సింగిల్ విండో ప్రెసిడెంట్ నాగ తిరుపాలు, గ్రామ మాజీ సర్పంచ్ చిన్న అయ్యన్న, నాయకులు పాలకులను వేణుగోపాల్ రెడ్డి, చంద్ర పెద్ద స్వామి, వెంగన్న, గోపా రమణారెడ్డి, గోపా సుబ్బారెడ్డి, కాల్వ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సుధీర్, కొమ్ము లక్ష్మన్న, న్యామతుల్లా, యువరాజు, జాకీర్ హుస్సేన్, వివిధ గ్రామాల వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలి



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): మండల వ్యాప్తంగా వర్షాలు కురవక సాగు చేసిన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని ఓర్వకల్లును వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నన్నూరు, ఓర్వకల్లు రైతు భరోసా కేంద్రాల్లో అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ పంటల సాగుకు గతేడాది చేసిన అప్పులు ఈ ఏడాదైనా తీరుతాయని ఆశించి రైతులు పంటలు వేస్తే వరుణుడు ముఖం చాటేయడంతో పంటలు దెబ్బతిని రైతుల ఆశలు అడియాసలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై నెలలో చెదురు ముదురు వర్షాలు పడడంతో రైతులు కంది, మొక్కజొన్న, ఆముదం, ఉల్లి తదితర పంటలు సాగు చేశారని అయితే సెప్టెంబర్ నెల పూర్తికావస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ ఎండు దశకు చేరుకున్నాయన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఎకరాకు రూ.40 నుంచి రూ.50 వేల దాకా పెట్టుబడులు పెట్టి రైతులు అప్పుల పాలయ్యారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం అందించి, కౌలు రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరారు. అలాగే రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కాటికాపర్ల సంఘం నాయకులు కష్ణుడు, రోషన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయచవితి పండుగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకుందాం

- డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు



హొళగుంద, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : వినాయచవితి పండుగను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకుందామని డిఎస్పీ శ్రీని వాస్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామ పెద్దలతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య సోదర భావం పెంపొందిస్తాయని, ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవడంలోనే అసలైన సంతోషం ఉంటుందని అన్నారు. వినాయకుని నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా అన్నదమ్ముల్లా కలిసి పండుగను జరుపుకోవాలని అన్నారు. పుకార్లను నమ్మవద్దని, అందరూ కలిసికట్టుగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## సామూహిక రిలే నిరాహార దీక్షలు



పత్తికొండ, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటూ టిడిపి ని యోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాం కుమార్ అ న్నారు శనివారం స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో నాలుగవ రోజు టీఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీకి ప్రజల్లో వచ్చే ఆదరణ చంద్రబాబు చేపట్టిన ''బాబు ష్యూ రిటి భవిష్యత్తు గ్యారెంటీ'' అలాగే ''నారాలో కేష్'' యువ గళం పాదయాత్ర చూసి తట్టు కోలేక సంబంధం లేని వాటిలో అక్రమ కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదు అని ఆయ న అన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులను వైఎస్సార్సీపీ నాయకులు కేసులు పెట్టి భయపెట్టాలనుకుంటే ఎవరు భయపడరని ఈ రోజు మీటైమ్ రేవు మా ప్రభుత్వం వచ్చిన తరువాత అందరి కథ చూస్తాం అని అ న్నారు ఈ కార్యక్రమంలో పత్తికొండ టిడిపి నియోజకవర్గ నాయకులు టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు, మండల నాయకులు,మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సియం బహిరంగ సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



పత్తికొండ సెప్టెంబర్ 16, మనం న్యూస్ : ఈ నెల19నఆలంకొండ దగ్గర లిఫ్ట్ ఇరిగే షన్ ద్వారా 68 చెరువులకు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు నింపే కార్యక్రమానికి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గంలో ఉన్న రైతుల పండుగలా జరుపు కో వాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ రైతు సోదరులకు పిలుపు నిచ్చారు.శనివారం స్థాని కవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్తికొండ తుగ్గలి మద్దికేర ముఖ్య వైసిపి కార్యకర్తల సమావేశం పత్తికొండ మండల కన్వీనర్ కారం నాగరాజు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాఎమ్మెల్సీ రామ సుబ్బా రెడ్డి,ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మలు పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఉత్సాహంతో68చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమం వి జయవంతం చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న9చెరువులను కూడా పూర్తి చేసే వి ధంగా చర్యలు తీసుకుంటున్నామని మొత్తం74 చెరువులకు నీళ్లు అందించే కార్యక్రమం చేపట్టేందుకు మన ప్రభుత్వంలో రావడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు 19న జరిగే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు మళ్లించే కార్యక్రమానికి సియం వైఎస్ జగన్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో రైతులు,ప్రజలు,కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ,మాజీ సర్పంచ్ సోమశేఖర్, శ్రీనివాసులు యాదవ్, తుగ్గలి మండల కన్వీనర్ జిట్ట నాగేష్,టిఎండి హు స్సేన్,మూడు మండలాల నాయకులు కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవరాశికి రక్షణ కవచం ఓజోన్ పొర

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



హొళగుంద, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు.ఓజోన్ పొర క్షీణత వల్ల మానవునికి కలిగే నష్టాల గురించి సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఓ3 ఆకారం ఏర్పాటు చేసారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవరాశికి రక్షణ కవచం ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. భూమి మీద ప్రతి ప్రాణి బ్రతకడానికి ముఖ్య కారణం సూర్యుడు. సూర్యుని నుండి వెలుతురు, వేడి, భూమికి చేరుతున్నాయి. దీని వలన రాత్రి పగలు ఏర్పడి జీవులు మనుగడ సాగిస్తున్నాయి. సూర్యుడి నుండి వచ్చే సూర్యరశ్మి వల్లే ఈ భూమిపై ప్రకతి గమనం సాగుతోంది. వెలుతురు వేడితో పాటుగా సూర్యుని నుండి జీవులకు హాని కలిగించే అతి నీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడితే సకల జీవరాశుల మనుగడకు ప్రమాదమే. అలా జరగకుండా ఓజోన్ పొర మనందరినీ కాపాడుతోంది అని ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎండీ నజీర్ అహమద్ విద్యార్థులకు అవగాహనపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి

- ఏఐపిటిఎఫ్

కర్నూలు, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : సెప్టెంబర్ 5 నుండి అక్టోబర్ 5 వరకుఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐపిటిఎఫ్) ఆధ్వర్యంలో భారత యాత్ర నాలుగు వేర్వేరు ప్రాంతాల యందు జరుగుతూ ఉంది. సెప్టెంబరు 5 వ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంన ప్రారంభమైన ఈ యాత్రలు అక్టోబరు 5 వ తేది అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఢిల్లీ యందు ముగుస్తుంది.ఆరోజు భారత రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి మరియు రె మంత్రికి వినతి పత్రం సమర్పణ చేయటం జరుగతుంది.ఈ యాత్ర 4 ప్రధాన డిమాండ్లతో కొనసాగుతోంది. ఒకటో డిమాండ్ సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించడం, రెండో డిమాండ్ ఒకే పనికి ఒకే జీతం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ టీచర్స్‌తో సమానంగా టీచర్లందరికీ ఒకే విధంగా ఇవ్వాలి. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లోని లోపాలను సవరణ చేయాలి. నాలుగవ డిమాండ్ కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేయాలి అని నాలుగు ప్రధాన డిమాండ్లతో ఈ యాత్రలు జరుగుతున్నవి. అందులో కన్యాకుమారి నుండి ప్రారంభమైన యాత్ర తమిళనాడు, కేరళ , పాండిచ్చేరి రాష్ట్రాల ద్వార ఆంధ్రలో చిత్తూరు మరియు అనంతపురం జిల్లా తరువాత 12 వ రోజు కర్నూలు జిల్లాలోకి వచ్చింది ఆంధ్రలో వున్న ప్రత్యేక పరిస్థితుల వలన




పోలీసు ఆంక్షల మూలాన కర్నూలు నందు టీజీవి కళాక్షేత్రంలో ఏఐపిటిఎఫ్ నాయకులు అప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు నాయకత్వంలో విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగినది.. ఈ సమావేశంలో ఏఐపిటిఎఫ్ జాతీయ కోశాధికారి హరి గోవిందన్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గురికర్, ఢిల్లీ రాష్ట్ర ప్రధాకార్యదర్శి నవీన్ కుమార్, జాతీయ మహిళా నాయకురాలు సీమా మాధుర్, రమాదేవి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం



కర్నూలు జిల్లా అధ్యక్షులు మునగాల మధుసూదన రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్ మరియు అప్టా సహా అధ్యక్షులు మధుసూదన రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి లక్ష్మన్న నంద్యాల జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ, మహబూబ్ బాషా పాల్గొనడం జరిగినది.సమావేశం అనంతరం కర్నూలు నగర వీధుల గుండా రాజవిహార్, ప్రకాష్ నగర్ మీదుగా తెలంగాణ రాష్ట్రం లోకి భారత యాత్ర వెళ్ళినది.

# కళ్ళు ఉండి చూడలేని జగన్ రెడ్డి

- బి.టి.నాయుడు

కర్నూలు, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : 2014 సంవత్సరం ఉమ్మడి రాష్ట్ర విడిపోయి ఆంధ్ర రాష్ట్రం వేరు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపొంది ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం జరిగిందని, వారికి ఆనాడు రాజధని లేని రాష్ట్రం 16 వేల కోట్ల లోటు బడ్జెట్, విభజన అసంబంధంగా జరిగి రాష్ట్రానికి రావలసిన వాటా ఆస్తులు మరియు నిధులు వంటివి రాకపోవడం ఇలా అన్ని సమస్యలున్నా తనకున్న అనుభవంతో ఒక్కొకటిగా చేధించుకుంటూ ముందుకు వెళ్ళారని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అ. ధ్యక్షులు, యం.యల్.సి బి.టి.నాయుడు తెలియజేశారు. ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ స్కిల్ డెవలప్మెంట్ గురించి తప్పుడు ఆరోపణలతో అక్రమంగా చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయించినందున వారి ఆరోపణలు తప్పు అని చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమమని దీనికి రుజువుగా కర్నూలు జి.పుల్లా రెడ్డి కాలేజి ఆవరణలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవల్మెంట్ సెంటర్ ను కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, యం.యల్.సి బి.టి.నాయుడు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఆకేపోగు ప్రభాకర్‌తో కలిసి సందర్శించి కళ్ళు లేని కబోదిగా వ్యవహరిస్తున్న జగన్ రెడ్డికి ఇదిగో స్కిల్ దెవలప్మెంట్ సెంటర్‌ను పత్రికా మీడియ ప్రతినిధుల సమక్ష్యంలో చూపిన సంధర్భంగా మాట్లాడటం జరిగింది. నూతన రాష్ట్రంలో ఒక పక్క ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న సంధర్భంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో అభివద్ధి సంక్షేమం చేయలేని స్థితిలో ఉన్నందున ఈ రాష్ట్రంలో ఎంతో మంది చదువుకున్న యువకులు హైదరబాద్, బెంగళూర్, మద్రాస్, కలకతా వంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్న సంధర్భంగా యువత వలసలను అరికట్టేందుకు ఆనాడు భారత దేశంలో 8 రాష్ట్రాలలో జర్మని సంస్థ సిమోన్స్ నిర్వహిస్తున్న నైపున్యాభివృద్ధి సంస్థలను అధ్యానం చేసేందుకు మధ్యప్రదెస్, కర్ణాటక, గుజరాత్, చతిస్ ఘడ్ మరియు ఇతర ప్రాంతాలలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలంప్మెంట్ సెంటర్స్‌ను అధ్యానం చేయడానికి ఐ.ఏ.యస్ బందాలను పంపి



సమగ్రమైన నివేధికలను తెప్పించుకొని మన రాష్ట్రంలో సిమోన్స్ సంస్థ 90 శాతం పెట్టుబడులు పెట్టగా కేవలం 10 శాతం మాత్రం ప్రభుత్వ వాటా కింద చెల్లించేందుకు నిర్ణయం చేసుకొని ఈ అంశాలనినింటిని శాసనసభలో చర్చిన తర్వాత ఆర్థిక శాఖ రాష్ట్ర ప్రవేశ పెట్టే బడ్జట్ లో పొందుపర్చిన తర్వాత క్యాబినెట్ ఆమొదం తెలియజేస్తే 2015న జి.వో నెంబర్ 4 ప్రకారం స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ను ఏర్పాటు చెసి 42 సెంటర్లను ఏర్పాటు చేయించి 2.13 లక్షల యువతకు శిక్షణను ఇప్పించడం జరిగింది. ఇందులో 75వేల మంది యువకులు వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలు పొందడం జరిగింది. ఇందులో చంద్రబాబు నాయుడు ఎ విధమైన అవినీతి అక్రమాలకు పాల్పడింది లేదని, కళ్ళు ఉండి చూదలేని కబోది జగన్ మోహన్ రెడ్డి చేసిన తప్పుకు పశ్చాతపం చెంది చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసును ఉపసమ్హరించుకోవాల్ని డిమాండ్ చెస్తున్నాను. అనంతరం కర్నూలు నియోజకవర్గం పార్టీ ఇంచార్జి శ్రీ టి.జి. భరత్ ఆధ్వర్యంలో నగరంలోని జొహరాపురం నుంచి 1 టౌన్ పోలిస్ స్టేషన్ వరకు జరిగిన కొవ్వొతుల ప్రదర్శన కార్యక్రమంలో బి.టి.నాయుడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు నంద్యాల నాగేంద్ర, సోమిసెట్టి నవీన్, డిగ్గం నాగరాజు యాదవ్, శ్రీనివాస్ భట్, ఎల్లప్ప, సత్రం రామక్రిష్ణుడు, రామాంజనేయులు, దండు సుందర్ రాజు, పేరపోగు రాజు మొదలగువారు పాల్గొన్నారు.

## చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలి

- దేవనకొండ మండల టిడిపి నాయకులు



దేవనకొండ, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని ఈసైకో జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉంచిన నేపథ్యంలో వారిని వెంటనే విడుదల చేయాలనిఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో దేవనకొండ మండల టిడిపి నాయకులు ఏడవ రోజు సామూహిక నిరాహారదీక్షా కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించటం జరిగింది.అనంతరం అందరికి నిమ్మరసం ఇచ్చి దీక్షా కార్యక్రమం విరమించటం జరిగింది. ఈకార్యక్రమానికి దేవనకొండ మండల టిడిపి నాయకులతో పాటు ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అలాగే రాష్ట్ర స్థాయి జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి,మండల స్థాయిలో వివిధ దాలలో ఉన్న టిడిపి నాయకులు,ఐటీడీపి తెలుగుయువత, టియన్‌యస్‌యఫ్,టియన్ టియుసి, నాయకులు నందమూరి అభిమానులు,టిడిపి యూత్ కోట్ల యూత్ నాయకులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున హాజరుకావడం జరిగింది.

## సచివాలయం కన్వీనర్లు గృహ సారథులుగా నియామకం



దేవనకొండ, 16, సెప్టెంబర్ మనం న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సచివాలయం కన్వీనర్లు, గహ సారథుల జె.సి.యస్. కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్‌గా తెర్నేకల్ సురేందర్ రెడ్డి కొత్త కాపని పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించిన ట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

## కుటుంబానికి ఆర్థిక సహాయం



కౌతాళం, సెప్టెంబర్ 16, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోని రౌడూర్ గ్రామంలో బోయ కాళంగి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే వై.బాలనాగరెడ్డి ఆదేశాల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మేరకు రౌడూరు గ్రామ సర్పంచ్ ఆర్కే కిష్టప్ప, మరియు వైస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ సుజాత, గ్రామ నాయకులు ఆర్ ఎం సుధాకర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పాండు రంగరెడ్డి, జయరాం తదితరులు ఉన్నారు.

## కెసి కెనాల్‌కు నీటి విడుదల చేయించిన ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 16, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు జరిగిన జిల్లా నీటి పారుదల శాఖ ముఖ్య అధికారుల సమావేశానికి హాజరై, నందికొట్కూరు నియోజకవర్గంలోని రైతు సోదరులు పడుతున్ననీటి కష్టాల గురించి, నీటి విడుదల అవసరం గురించి కూలంకషంగా చర్చించి, రైతులకు తప్పనిసరిగా నీటిని విడుదల చేయాల్సి ఉన్నదని లేక పోతే ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతారని ఉన్నతాధికారులను ఒప్పించి మల్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా శనివారం నాడు కే.సి.కెనాల్ కు నీటిని విడుదల చేయించిన శాసనసభ్యులు తోగురు ఆర్థర్ గారికి సహకరించిన నీటి పారుదల శాఖ అధికారులకు రైతులు కతజ్ఞతలుతెలియజేశారు.

# చలో విజయవాడ జయప్రదం చేయండి

- కెవిపిఎస్, ఏపీ వ్యవసాయ, కార్మిక సంఘాల పిలుపు



ఓర్వకల్లు, సెప్టెంబర్ 16, (మనం న్యూస్): దళితుల సమస్యలపై కెవిపిఎస్, ఏపీ వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 29న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, సిఐటియు మండలాధ్యక్షుడు శ్రీధర్, కెవిపిఎస్ మండల కార్యదర్శి రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం ఓర్వకల్లు ప్రజాసంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ మండలాధ్యక్షుడు మద్దిలేటి అధ్యక్షతన కెవిపిఎస్, వ్యాకాసం, కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతతత్వ పార్టీ అయిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, మైనార్టీలు, గిరిజనులపై తీవ్ర నిర్బంధం, అణచివేత కొనసాగుతోందన్నారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దళితులకు అనుకూలంగా ఉన్న చట్టాలన్నింటినీ మార్చి వారిని మరింత పేదలుగా మారే విధంగా వ్యవహరిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని పూర్తిగా ఎత్తేయడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. దళిత యువకులపైన మూత్ర విసర్జన చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, కేంద్ర సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే వారిని జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై హింసాత్మక చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని దళిత వర్గాలకు భరోసా కల్పించాలని కోరారు. దళితుల రక్షణ కోసం చేపట్టిన జిల్లా జీపు జాత ఈనెల 22న నన్నూరు గ్రామానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాటికాపర్ల సంఘం మండల కన్వీనర్ కష్ణుడు, వ్యాకాసం మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, సహాయ కార్యదర్శులు నాగరాజు, శేషయ్య, డప్పు కళాకారుల సంఘం మండల నాయకులు చిన్న మద్దయ్య, రామకష్ణ, మద్దిలేటి, రోషన్న పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయండి

- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 16, మనం న్యూస్ : ఈ నెల 19వ తేదీన కృష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లు రేపు సాయంత్రం నాటికి పూర్తి చేయాలని టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆర్డీఓలు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల అంశాలపై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని ప్రారంభించనున్నారని అందుకు గాను హెలిప్యాడ్ గుర్తించడం జరిగిందని సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని, అదే విధంగా హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరుకు వచ్చే మార్గంలో రెండు ప్రక్కల బ్యారికేడింగ్ చేయించాలని, రోడ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని, ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్లు తొలగించాలని, రోడ్డు వెడల్పు పనులు చేయించాలని అదే విధంగా హెలిప్యాడ్, వేదిక స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన టెంట్స్, మొబైల్ టాయ్లెట్స్, త్రాగు నీరు, వేదిక స్థలం వద్ద చేయాల్సిన డెకరేషన్ ఏర్పాట్లు రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అదేశించారు. పంప్ హౌజ్ లోపల మరియు బయట పెయింటింగ్ వేయించాలని ఇరిగేషన్ ఎస్ఈ ని అదేశించారు. హెలిప్యాడ్ వద్ద పవర్ పాయింట్ సప్లై ఈరోజు సాయంత్రం లోపు ఏర్పాటు చేయాలని, పంప్ హౌజ్ వద్ద స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపిఎస్పీడిసిఎల్ ఎస్ఈ ని అదేశించారు. జిల్లా ఎస్పీ కష్ణకాంత్ మాట్లాడుతూ హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరుకు రోడ్ లెవెలింగ్ పనులు చేయించాలని, ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్లు తొలగించాలని, రోడ్డు వెడల్పు పనులు చేయించాలని, పైలాన్ ప్రారంభించే దారిలో బండరాళ్లు, చెల్లాచెదురైన చెత్త ఉన్నాయని వాటిని తీసివేసే విధంగా, హంద్రీ నీవా కాలువ పెద్దది, నీరు కూడా ఎక్కువగా ఉన్నాయని ప్రజాల క్షేమం కోసం లైఫ్ జాకెట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దష్టికి తీసుకొని రాగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ హెలిప్యాడ్ సిద్ధం అవ్వగానే హెలిప్యాడ్ కో ఆర్డినేట్స్ పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎడి సర్వేయర్ ని అదేశించారు. వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబర్ ఆజమ్, షాహీన్ అఫ్రిది మధ్య మాటల యుద్ధం!




భారీ అంచనాల మధ్య ఆసియాకప్ బరిలోకి దిగి.. ఫైనల్ చేరకుండానే వెనుదిరిగిన పాకిస్థాన్ జట్టులో లుకలుకలు బయటపడ్డాయి. సూపర్-4లో భాగంగా బంగ్లాదేశ్‌పై నెగ్గి.. భారత్, శ్రీలంక చేతిలో ఓడిన పాక్.. రెండు పాయింట్లతో తుదిపోరుకు దూరమైంది. ఈ నేపథ్యంలో చివరి మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్లో పాకిస్థాన్ ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం జరిగినట్లు తెలిసింది. ఆట పూర్తయిన అనంతరం జట్టు ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడిన పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. ప్లేయర్లు బాధ్యతాయుతంగా ఆడలేదని ఆరోపించినట్లు సమాచారం. దీనిపై స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిది కోపోద్రిక్తుడైనట్లు ఓ వార్తా పత్రిక పేర్కొంది.

'అందరినీ ఒకే గాటిన కట్టడం సరికాదని.. మెరుగైన ఆటతీరు కనబర్చిన వారిని సారథిగా ప్రశంసించాల్సిన బాధ్యత నీపై ఉంది' అని షాహీన్ టీమ్ మీటింగ్లో అన్నట్లు తెలిసింది. అదే సమయంలో బాబర్ ఆజమ్ కూడా ఏదో అనడంతో ఇద్దరి మధ్య మాటా మాట పెరిగినట్లు ఆ పత్రిక వెల్లడించింది. అదే సమయంలో పక్కన ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ ఇద్దరికీ సర్ది చెప్పి పక్కకు తీసుకెళ్లాడట. కాగా.. అసలు శ్రీలంక చేతిలో ఓటమి అనంతరం పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ జట్టు సభ్యులతో సమావేశం నిర్వహించకుండానే స్వదేశానికి బయలు దేరాడని కొన్ని పత్రికలు పేర్కొన్నాయి. హోటల్ రూమ్లో సమావేశం ఉంటుందని అంతా భావించినా.. బాబర్ మాత్రం ప్లేయర్లను కలువకుండానే వెళ్లినట్లు సమాచారం. మరి వన్డే ప్రపంచ కప్‌కు నిండా నెల రోజులు కూడా లేని సమయంలో పాకిస్థాన్ జట్టులో అంతా సవ్యంగా లేదనే విషయం మాత్రం తేట తెల్లమైంది.

# ఆసియా కప్ ఫైనల్‌లో చెక్కు చెదరని నెహ్రా రికార్డు




ఆసియా కప్ ఫైనల్ ఫైట్‌కు భారత్, డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక జట్లు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో నేడు ఇరుజట్ల మధ్య టైటిల్ పోరు హోరాహోరీగా జరుగనుంది. ఈ మెగా టోర్నీ ఫైనల్లో భారత బౌలర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలు మరో మూడు వికెట్లు తీస్తే చరిత్ర సృష్టిస్తారు. ప్రస్తుతం కుల్దీప్ జడ్డూ ఖాతాలో మూడేసి వికెట్లు ఉన్నాయి. ఆసియా కప్ ఫైనల్లో భారత బౌలర్లకు గొప్ప రికార్డు ఉంది. విశేషం ఏంటంటే.. మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా నెలకొల్పిన రికార్డు ఇంకా చెక్కు చెదరలేదు. నెహ్రా మూడు ఫైనల్స్లో కలిపి 6 వికెట్లు పడగొట్టాడు. దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ రెండో స్థానంలో నిలిచాడు. కపిల్ రెండు ఫైనల్ మ్యాచుల్లో 5 వికెట్లు తీశాడు. మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ రెండు ఫైనల్స్లో 4 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకూ మూడు ఫైనల్స్ ఆడిన జడేజా 3 వికెట్లు తీశాడంతే. చైనా మన్ బౌలర్ కుల్దీప్ 2018లో 3 వికెట్లతో చెలరేగాడు. రెండు ఫైనల్స్ ఆడిన స్టార్ పేసర్ బుమ్రా రెండు వికెట్లు మాత్రమే తీశాడు. రేపు జరుగబోయే టైటిల్ పోరులో లంక స్పిన్నర్ దునిత్ వెల్లలాగే, కుల్దీప్ యాదవ్ కీలకం కానున్నారు.

**వరుణుడు అడ్డుపడేనా..!**

లీగ్ మ్యాచ్లతో పాటు సూపర్ 4 మ్యాచ్లకు అంతరాయం కలిగించిన వరుణుడు ఫైనల్ను కూడా వదిలేలా లేడు. ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్కు వాన గండం ఉన్నట్లు కొలంబో వాతావరణ కేంద్రం వెల్లడించింది. దాంతో, మ్యాచ్ వర్షార్పణం అవుతుందా? రిజర్డ్ డే కేటాయిస్తారా? అనే సందేహం అందరిలో నెలకొంది. అయితే.. ఆదివారం(సెప్టెంబర్ 17న) వర్షం పడితే కనీసం 20 ఓవర్లు అయినా ఆడిసార్తు. ఒకవేళ అదీ సాధ్యం రిజర్వ్ డే(సెప్టెంబర్ 18)న యథావిధిగా మ్యాచ్ జరుగుతుంది. దురదృష్టం కొద్దీ ఆరోజు కూడా వరుణుడు అడ్డుపడితే ఇరుజట్లను విజేతగా ప్రకటించే అవకాశం ఉంది.

## బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్..

**కివీస్ కొత్త కెప్టెన్‌గా ఫెర్గూసన్**

ఇంగ్లండ్ చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్ మరో సిరీస్కు సిద్ధమవుతోంది. త్వరలోనే బంగ్లాదేశ్ గడ్డపై మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. దాంతో, న్యూజిలాండ్ క్రికెట్ ఈ రోజు 15మందితో కూడిన స్క్వాడ్ను ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ కేన్ విలిమయ్సన్, వైస్ కెప్టెన్ టామ్ లాథమ్ అందుబాటులో లేకపోవడంతో లాకీ ఫెర్గూసన్‌కు సారథిగా బాధ్యతలు అప్పగించింది. వరల్ కప్ బృందంలోలేని చాలామంది ఆటగాళ్లను సెలెక్టర్లు ఈ సిరీస్కు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 21న కివీస్, బంగ్లాదేశ్ తొలి వన్డే ఆడనున్నాయి.

న్యూజిలాండ్ స్క్వాడ్ : లాకీ ఫెర్గూసన్(కెప్టెన్), ఫిన్ అలెన్, టామ్ బండిల్, ట్రెంట్ బౌల్ట్, చాడ్ బోవ్స్, డేన్ క్లీవర్, డీన్ ఫాక్స్క్రాఫ్ట్, కైలీ జేమిసన్, కోల్ మెక్కాంచీ, ఆడం మిల్నే, హెన్రీ నికోలస్, రచిన్ రవీంద్ర, ఇష్ సోధీ, బ్లెయిర్ టిక్నర్, విల్ యంగ్.

నాలుగేళ్ల క్రితం ప్రపంచ కప్ ఫైనల్ ఆడిన న్యూజిలాండ్ అనూహ్యంగా టైటిల్ చేజార్చుకుంది. బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అద్భుత ప్రదర్శనతో ఇంగ్లండ్ కప్పు ఎగరేసుకపోయింది. దాంతో, కివీస్ ఈసారి ట్రోఫీ అందు కోవాలనే పట్టుదలతో ఉంది. అయితే.. కెప్టెన్ విలియమ్సన్ ఇంకా ఫామ్ చాటుకోలేదు.

# ఆసియాకప్ ఫైనల్‌కు వర్షం అడ్డుపడితే.. విజేతను నిర్ణయించేది ఎలా!



ఆసియాకప్ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు అన్నీ మ్యాచ్లకు వర్షం అడ్డుపడింది. లీగ్ దశలో భాగంగా చిరకాల ప్రత్యర్థి భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ భారీ వర్షం కారణంగా అర్థాంతరంగా రద్దు కాగా.. ఆ తర్వాత కూడా పలు మ్యాచ్లకు వరుణుడు అడ్డుకున్నాడు. దీంతో సూపర్-4 దశలో భారత్, పాకిస్థాన్ పోరుకు రిజర్వ్ డే కేటాయించారు. ఆందోళన చెందినట్లే ఆ మ్యాచ్కు కూడా వర్షం ఆటంకం కలిగించగా.. రెండు రోజుల పాటు సాగిన పోరులో టీమ్ ఇండియా విజయం సాధించింది. ఆదివారం జరుగనున్న ఫైనల్‌కు వర్షం అంతారాయం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరి ఈ నేపథ్యంలో భారత్, శ్రీలంక మ్యాచ్ రద్దయితే పరిస్థితేంటి? దాయాదుల పోరులాగే తుది సమరానికి కూడా రిజర్వ్ డే కేటాయించారు. అంటే అనివార్య కారణాల వల్ల ఆదివారం ఆట సాధ్యం కాకపోతే సోమవారం ఫైనల్ కొనసాగుతుంది. రెండు రోజుల్లో కలిపి కనీసం 20 ఓవర్ల మ్యాచ్ సాధ్యమైనా.. అందులో మెరుగైన ప్రదర్శన చేసిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. అలా కాకుండా వరుణుడు గనక తెరిపినివ్వకపోతే.. మాత్రం ఇరు జట్లను ఉమ్మడి విజేతగా ప్రకటిస్తారు. అయితే ప్రధాన ఆటగాళ్లు గాయాలతో దూరమవడం శ్రీలంకను ఇబ్బంది పెడుతుండగా.. భారత్ మాత్రం మెరుగైన బలగంతో మెగా మ్యాచ్‌కు సిద్ధమైంది. 1984లో ప్రారంభమైన ఆసియాకప్‌లో ఇప్పటి వరకు టీమ్‌ఇండియా అత్యధికంగా 7 సార్లు విజేతగా నిలువగా.. ఆ తర్వాత శ్రీలంక 6 సార్లు టైటిల్ ఎగరేసుకుపోయింది.

మనం సినిమా
manamcinema




# మైండ్ బ్లోయింగ్ ఫోజులతో సాన్య

సాన్య మల్హోత్రా అందాల జడివాన కొనసాగుతూనే ఉంది. గ్లామరస్ స్టిల్స్ విషయంలో రోజు రోజుకు తన పరిధి దాటుతూ సాన్య మల్హోత్రా రెచ్చిపోతుంది. ఛాన్స్‌లు రావాలంటే నటనతో పాటు గ్లామర్‌కి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె గుర్తించినట్లు ఉంది. దీంతో సాన్య మల్హోత్రా సోషల్ మీడియాలో చేస్తున్న గ్లామర్ రచ్చ అంతా ఇంతా కాదు. బోల్డ్ ఫోజులతో తరుచూ వైరల్ అవుతుంది. దీనికితోడు జవాన్ సినిమాలో సైతం సాన్య మల్హోత్రా ఓ కీలక పాత్రలో మెరిసింది. జవాన్ హిట్‌తో తనకు కూడా క్రేజ్ పెరిగిందని.. ఆ క్రేజ్‌ను నిలబెట్టుకోవడం ఈ బ్యూటీకి బాగా తెలుసు అట. అందుకే, సాన్య మల్హోత్రా ప్రస్తుతం గ్లామర్ మోత మోగిస్తోంది. నెటిజన్ల హృదయాలు విలవిల లాడేలా సాన్య అందాల ఆరబోతలో జెడ్ స్పీడ్‌లో దూసుకు పోతుంది. పైగా ఈ మధ్య సాన్య మల్హోత్రా రెగ్యులర్‌గా జిమ్‌కి కూడా వెళుతూ ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టింది. ఇలా ట్రెండీ డ్రెస్సుల్లో గ్లామర్ ఒలకబోస్తూ బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారుతోంది. తాజాగా మైండ్ బ్లోయింగ్ డ్రెస్‌లో మంటలు పుట్టించే ఫొటోస్ షేర్ చేసింది. ముఖ్యంగా తన క్లీవేజ్ అందాలన్నీ సాంతం ఒలకబోసింది. దీంతో ఆమె ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరి ఈ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి. అన్నట్టు 2016లో విడుదలైన దంగల్ సినిమా ద్వారా సాన్య మల్హోత్రా సినీరంగంలోకి అడుగు పెట్టింది.

# ఉత్తమ చిత్రంగా సీతారామం..

**క్లాసికల్ లవ్‌స్టోరీకి ప్రతిష్టాత్మక అవార్డు..!**







గతేడాది హైయెస్ట్ ప్రాఫిటెబుల్ మూవీస్లో సీతారామం ఒకటి. అసలెలాంటి అంచనాల్లేకుండా రిలీజైన ఈ సినిమాకు ఫ్యామిలీ ఆడియెన్స్ పట్టం కట్టారు. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమా వచ్చిందంటూ థియేటర్లకు పరుగులు తీశారు. ఇప్పటికే సినిమా రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే దాదా సాహేబ్ ఫాల్కే అవార్డును గెలుచుకుంది. దానితో పాటు ఇటీవలే ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ అవార్డును కూడా సీతారామం సినిమా సొంతం చేసుకుంది. కాగా తాజాగా ఈ సినిమా మరో ప్రతిష్టాత్మక అవార్డు గెలుచుకుంది. సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ - 2023 వేడుకల్లో ఉత్తమ చిత్రంగా సీతారామం నిలిచింది. దుబాయ్ వేదికగా అట్ట హాసంగా ప్రారంభమైన ఈ వేడుకలు రెండు రోజుల పాటు జరగనున్నాయి. మొదటి రోజు తెలుగు, కన్నడ స్టార్స్ హాజరయ్యారు. ఇక ఇదే అవార్డ్ ఫంక్షన్లో ఉత్తమ పరిచయ నటిగా మృనాళ్ ఠాకూర్ అవార్డును అందుకుంది. ఉత్తమ నటుడిగా ఎన్టీఆర్ (ఆర్ఆర్ఆర్ మూవీ) అవార్డు అందుకున్నాడు. ఇక సీతారామం రిలీజ్యే నాటికి ప్రేక్షకుల్లో పెద్దగా అంచనాల్లేవు. పైగా దర్శకుడు హను రాఘవపూడికి గతంలో చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేదు. ఇక దుల్కర్‌కు క్రేజ్ ఉంది కానీ, మరీ హీరోగా సినిమాను తన భుజాలపై నడిపించే అంత పాపులారిటీ లైదు. దానికి మించి ఇక్కడ దుల్కర్కు చెప్పుకోదగ్గ మార్కెట్ కూడా లేదు. ఇక మృనాళ్ ఠాకూర్ను చూడటమే మొదటి సారి. కాస్తో కూస్తో ఈ సినిమాపై బజ్ వచ్చిందంటే దానికి రష్మిక మందనే కారణం. విడుదలకు ముందు టీజర్, ట్రైలర్లకు కూడా పెద్దగా హైప్ ఏమీ తీసుకురాలేదు. కట్ చేస్తే తొలిరోజే రికార్డు స్థాయిలో కలెక్షన్లు. దుల్కర్, మృనాళ్ నటనకు తెలుగు ప్రేక్షకులు వెర్రెత్తిపోయారు. డైరెక్టర్ హను టేకింగ్, విజన్‌కు ఫిదా అయిపోయారు. చాలా కాలం తర్వాత ఫ్యామిలీ ఆడియెన్స్‌తో థియేటర్లు కిక్కిరిపోయాయి. విమర్శకుల ప్రశంసలు పొందిన ఈ సినిమా కలెక్షన్లలోనూ రికార్డులు సృష్టించింది. దాదాపు రూ.35 కోట్ల బ్రేక్ ఈవెన్‌తో రంగంలోకి దిగిన ఈ సినిమా ఫైనల్ రన్లో ఏకంగా రూ.90 కోట్లు కొల్లగొట్టి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది.

# బెస్ట్ యాక్టర్ అవార్డుపై జూనియర్ ఎన్టీఆర్ ఎమోషనల్ స్పీచ్..!



శుక్రవారం రాత్రి జరిగిన సైమా-2023 వేడుకలకు దక్షిణాది తారా తోరణం అంతా ఒకట్టైంది. తెలుగు, కన్నడ పరిశ్రమకు చెందిన సినీ ప్రముఖులు అవార్డు ఫంక్షన్లో సందడి చేశారు. ఈ వేడుకకు దుబాయ్ వేదికైంది. ఇక ఉత్తమ నటుడిగా ఎవరు ఎంపికవుతారనే సస్పెన్సుకు తెర దించుతు తారక్ పేరును ప్రకటించారు. ఆర్ఆర్ఆర్లో కొమరం భీమ్‌గా ఎన్టీఆర్ టెర్రిఫిక్ పర్ఫార్మెన్సుకు ఈ అవార్డు వరించింది. ఇక అవార్డు గెలుచుకున్న ఎన్టీఆర్ తన స్పీచ్‌తో అభిమానులు హృదయాలను ఉద్వే గానికి గురి చేశాడు. నా ఒడుదొడుకుల్లో అభిమానులు నాకు ప్రతినిత్యం తోడుగా, అండగా ఉన్నారు. కిందపడ్డ ప్రతీసారి తోడుగా నిలిచి, నన్ను పట్టుకుని ఉన్నత స్థాయికి తీసుకొచ్చారు. నా కంటి నుంచి వచ్చిన ప్రతి బొట్టుకు వాళ్లూ బాధపడ్డారు. నా సంతోషంలో పాలు పంచుకున్నారు. నన్ను అభిమానించే వారందరికీ పాదాభివందనం చేస్తున్నాను. అలాగే నాపై నమ్మకంతో కొమురం భీమ్ లాంటి అద్భుతమైన పాత్రను అప్పగించినందుకు రాజమౌళికి ధన్యవాదాలు అంటూ స్పీచ్ ఇచ్చాడు. తారక్ స్పీచ్‌కు ఆడిటోరియం మొత్తం హర్ష ధ్వానాలతో మార్మోగిపోయింది. ఇక ధమాకా సినిమాకుగానూ శ్రీలీల ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. ఉత్తమ చిత్రంగా సీతారామం, ఉత్తమ దర్శకుడిగా రాజ మౌళి అవార్డులు గెలుచుకున్నారు. ఇక రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలో.. శనివారం తమిళ, మలయాళ భాషలకు సంబంధించిన అవార్డులు ప్రధానం చేశారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.